




# అక్షర రేఖ

తెలుగు దినపత్రిక

Simultaneously Published from Adilabad

RNI NO. TELTEL/2012/44706

శనివారం 18 జూలై 2026 | Akshara Rekha Telugu Daily | వెల : 3/- | సంపుటి : 15 | సంచిక : 64 | పేజీలు : 8




## పదేళ్లలో 152 పేపర్ లీక్‌లు

ఈ నాలుగు అన్యాయాలపైనే పోరాడాలి' : విద్యార్థులతో రాహుల్ గాంధీ

విద్యార్థులు 4 రకాల అన్యాయాల్ని ఎదుర్కొంటున్నారు:

దెహ్రాదూన్‌లో ఛాత్రోం కీ గూంజ్ కార్యక్రమంలో విద్యార్థులతో మాట్లాడిన రాహుల్ గాంధీ

పేపర్ లీక్స్ నిజాయతీ విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తున్నాయని వ్యాఖ్యలు

## అక్టోబరు వరకు లోటు వర్షపాతమే


- గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటున్న రైతాంగం
- రిజర్వాయర్లలో నీటి నిల్వలూ అంతంతే
- సాగునీటి లభ్యత ఆధారంగానే పంటలు వేయాలి
- వరిలో స్వల్పకాలిక రకాలను పండించాలి
- అత్యవసర ప్రత్యామ్నాయ వ్యవసాయ ప్రణాళికలో సిఫార్సులు



**హైదరాబాద్**

తెలంగాణలో వానాకాలం సీజన్ అత్యంత కీలకమైన ఐదు నెలల్లోనూ తీవ్రమైన వర్షాభావ పరిస్థితులే నెలకొని ఉంటాయని ప్రభుత్వం వెల్లడించింది. గత 46 రోజులుగా లోటు వర్షపాతం ఉండగా ఆగస్టు, సెప్టెంబరు, అక్టోబరు నెలల్లో కూడా సాధారణ వర్షపాతం కంటే తక్కువగానే నమోదవుతుందని పేర్కొంది. గోదావరి, కృష్ణా నదీ పరీవాహక ప్రాంతాలకు - మిగతా3లో

## తెలంగాణలో పొలిటికల్ తీన్‌మార్!



- తెలంగాణ దంగల్ 2029కి సెమీఫైనల్స్ షురూ..
- మొదటి నుంచీ తెలంగాణ రైజింగ్ అంటున్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.
- డెవలప్‌మెంట్ సబ్జెక్ట్‌లో భిన్నాభిప్రాయాలుంటే ఉండొచ్చు.
- పొలిటికల్‌గా మాత్రం తెలంగాణ రైజింగే..!
- దీంతో టాప్‌గేర్‌లోకి వచ్చాయి మూడు పార్టీలు.
- ఎవరి బ్యాటింగ్ వాళ్లు ఆడుతూ, స్కోరు బోర్డును పరుగులెత్తిస్తున్నారు.
- మూడు పార్టీల మధ్య ఒక నంబర్‌గేమ్ కూడా మొదలైంది



## పౌరసత్వ నిర్ధారణకు ఆ పత్రాలు చెల్లవు

- పౌరసత్వానికి భూమి పత్రాలు ఆధారం కాదని కలకత్తా హైకోర్టు తీర్పు
- చొరబాటు ఆరోపణలతో అరెస్టయిన వ్యక్తి పిటిషన్‌పై విచారణ
- సరైన పౌరసత్వ ధ్రువపత్రాలు సమర్పించాలని పిటిషనర్‌కు ఆదేశం
- ఆధార్, ఓటర్ ఐడీ వంటివి కూడా పౌరసత్వానికి నిశ్చయమైన ఆధారాలు కావని స్పష్టం

## ఆ బిల్లుల ఆమోదమే ప్రభుత్వ ప్రాధాన్యం

- పార్లమెంట్ సమావేశాలపై చీణూ వ్యూహరచన
- దిల్లీలోని కర్తవ్యభవన్‌లో సమావేశమైన ఎన్‌డీఏ కూటమి
- రానున్న వర్షకాల సమావేశంలో ప్రభుత్వ విధివిధానాలపై సాగిన చర్చలు
- ప్రవేశపెట్టబోయే బిల్లులపై కసరత్తు చేస్తున్న కూటమి
- డీలిమిటేషన్‌పై అధ్యయనం చేసి నిర్ణయం తీసుకుంటామన్న డీఎంకే



## ఏ దిక్కు నుంచి బుల్లెట్లు దూసుకొస్తాయో ఊహించలేని పరిస్థితి

- పంజాబ్ ప్రభుత్వంపై మోదీ ధ్వజం
- ఆప్ ప్రభుత్వంలో నేరగాళ్లు బహిరంగంగానే బెదిరింపులకు దిగి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని ధ్వజం
- పంజాబ్ రాష్ట్ర బడ్జెట్‌లో సింహభాగం కేవలం అప్పులు తీర్చడానికే వినియోగిస్తున్నారని వ్యాఖ్య
- ప్రభుత్వాన్ని నడుపుతున్న పెద్దలు ఆ నిధులను తమ సొంత పనులకు వాడుకుంటూ ప్రజాధనంతో విలాసాలు అనుభవిస్తున్నారు





## తెలంగాణ ఉద్యోగుల ఆరోగ్య పథకం ప్రారంభం

- కొత్తహెల్త్ కార్డులు అందజేసిన మంత్రులు
- సచివాలయంలో నూతన ఈహెచ్‌ఎస్ ప్రారంభ కార్యక్రమం
- ఉద్యోగుల హెల్త్‌కార్డులను ఆవిష్కరించిన భట్టి విక్రమార్క, రాజనరసింహ
- 9.5 లక్షల మంది ఆరోగ్య సమస్యలకు పరిష్కారం చూపేలా ఈహెచ్‌ఎస్ తెచ్చామన్న భట్టి

**హైదరాబాద్**

ఉద్యోగుల సంక్షేమాన్ని తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్య అంశంగా పరిగణిస్తోందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. నూతన రాష్ట్రం ఏర్పడిన తర్వాత పదేళ్ల పాటు గత బీఆర్ఎస్? ప్రభుత్వం ఉద్యోగుల ఆరోగ్య పథకాన్ని, ఇతర ప్రయోజనాలను విస్మరించిందని ఆరోపించారు. ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు నగదు రహిత చికిత్సల కోసం రూపొందించిన ఉద్యోగుల నూతన ఆరోగ్య పథకాన్ని మంత్రి దామోదర రాజనర్సింహతో కలిసి భట్టి విక్రమార్క ప్రారంభించారు. నూతన ఈహెచ్‌ఎస్ పోర్టల్, హెల్త్‌కార్డులను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రసంగించారు. రాష్ట్రవ్యాప్తంగా 17లక్షల 88వేల - మిగతా3లో

## ధరణి లావాదేవీలపై విచారణకు సిట్

- ధరణి పోర్టల్ అవకతవకలపై సిట్
- సచివాలయంలో సీఎం రేవంత్ అధ్యక్షతన కేబినెట్ భేటీ
- ధరణి లావాదేవీలపై సమగ్ర విచారణ జరపాలని నిర్ణయం
- పంచాయతీల ఆదాయం సొంత ఖాతాలోనే జమ చేయాలని నిర్ణయించిన కేబినెట్
- ఇప్పటికే చేపట్టిన ఫోరెన్సిక్ ఆడిట్‌లో దాదాపు 10 వేలకుపైగా అనుమానాస్పద లావాదేవీలున్నట్లు ప్రభుత్వం గుర్తించింది




**హైదరాబాద్**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో జరిగిన కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మూడు గంటల పాటు సాగిన ఈ భేటీలో పలు అంశాలు చర్చకు వచ్చాయి. ధరణి లావాదేవీలపై సమగ్రవిచారణ జరపాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. వివిధ శాఖల అధికారులు, నిపుణులతో సిట్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. పంచాయతీల ఆదాయం సొంత ఖాతాలోనే జమ చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. మంత్రివర్గ సమావేశం అనంతరం నిర్ణయాలను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వివరించారు. భూముల రికార్డులు, భూ క్రయ విక్రయాలకు సంబంధించి ధరణి పోర్టల్ ద్వారా జరిగిన అక్రమాలు, అవకతవకలపై సమగ్ర విచారణకు ప్రత్యేక సిట్? ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపిందని - మిగతా3లో



## ఉచిత హామీలు ఇచ్చే పార్టీల గుర్తింపు రద్దు చేయాలి

- లిస్టింగ్ చేయాలంటూ సుప్రీంను కోరిన పిటిషనర్
- ఉచితాలపై దాఖలైన పిల్‌ను త్వరగా విచారించాలని సుప్రీంకోర్టుకు విజ్ఞప్తి
- 2022లోనే కేంద్రం, ఎన్నికల సంఘానికి నోటీసులు జారీ చేసిన ధర్మాసనం





## మెక్సికోలో భారీ భూకంపం

- మెక్సికో దక్షిణ పసిఫిక్ తీరంలో భారీ భూకంపం
- రిక్టర్ స్కేలుపై 7.3గా నమోదైన భూకంప తీవ్రత
- గ్వాటెమాలా, ఎల్ సాల్వడార్ వరకు కంపించిన భూమి

# రథయాత్ర కాదు... ధర్మయాత్ర

**--నేడు జగిత్యాల పుర వీధులలో రథ యాత్ర**
**--పూరీ జగన్నాథ రథయాత్ర శ్రీకృష్ణుని లీలలు,**
**సనాతన ధర్మం, సేవా భావాన్ని ప్రపంచానికి చాటే మహోత్సవం**






**జగిత్యాల, జూలై 17, అక్షర రేఖ న్యూస్ మానేరు సురేష్** ప్రపంచంలో అత్యంత వైభవంగా నిర్వహించబడే ఆధ్యాత్మిక ఉత్సవాలలో పూరీ జగన్నాథ రథయాత్రకు విశిష్ట స్థానం ఉంది. ఇది కేవలం ఒక మతపరమైన ఉత్సవం మాత్రమే కాదు; సనాతన ధర్మం బోధించే సమానత్వం, సేవ, భక్తి, ప్రేమ, కర్తవ్యం, మానవత్వం వంటి శాశ్వత విలువలకు ప్రతీక. ఒడిశాలోని పూరీ క్షేత్రంలో కొలువై ఉన్న జగన్నాథ స్వామి, అన్నయ్య బలభద్రుడు, చెల్లెలు సుభద్రాదేవి ప్రతి సంవత్సరం ఆషాఢ శుక్ల ద్వితీయ రోజున మహారథాలపై గుండిచా ఆలయానికి బయలుదేరడం ఈ మహోత్సవ విశేషం. ఈ మహోత్సవ వేడుక 2026 జులై 18 శనివారం రోజున జగిత్యాల పట్టణ పూర వీధుల గుండ మధ్యాన్నం రథయాత్ర యాత్ర గూర్చి మాట్లాడుతు జగన్నాథుడు అంటే "జగత్తుకు నాథుడు", అంటే సమస్త మానవాళికి చెందిన దైవస్వరూపం. ఆలయంలో మాత్రమే కాకుండా ప్రతి భక్తుని వద్దకు స్వయంగా వెళ్లి ఆశీర్వదించే దేవుని కరుణను ఈ రథయాత్ర ప్రతిబింబిస్తుంది. అందుకే ఈ యాత్రను భక్తి, సమానత్వం, దైవానుగ్రహానికి ప్రతీకగా భావిస్తారు. జగన్నాథ స్వామి రూపంలో శ్రీకృష్ణుని విశ్వరూప తత్వం ప్రతిఫలిస్తుంది. గోకులంలో ప్రేమను, మథురలో అధర్మ నిర్మూలనను, ద్వారకలో ఆదర్శ పాలనను, కురుక్షేత్రంలో భగవద్గీత ద్వారా కర్తవ్యాన్ని బోధించిన శ్రీకృష్ణుని దివ్యలీలల సారాంశమే జగన్నాథ తత్వం. రథయాత్ర మనకు "దేవుడు అందరివాడు" అనే విశ్వసత్యాన్ని గుర్తు చేస్తుంది. ఈ సందర్భంగా రాజులు, ప్రజలు, ధనవంతులు, పేదలు అనే భేదం లేకుండా అందరూ ఒకే తాడును పట్టుకొని రథాన్ని లాగడం ద్వారా సనాతన ధర్మం చెప్పే సమానత్వ సందేశం ఆచరణలో కనిపిస్తుంది. రథాన్ని లాగడం అనేది కేవలం శారీరక శ్రమ కాదు; అది వినయం, సేవాభావం, అహంకారాన్ని విడిచిపెట్టే ఆధ్యాత్మిక సాధన. ప్రతి సంవత్సరం కొత్త కలపతో రథాలను నిర్మించడం ద్వారా జీవితం కూడా ప్రతి రోజూ సత్కార్యాలతో నూతనంగా నిర్మించుకోవాలని ఈ ఉత్సవం బోధిస్తుంది. నేటి యువత సాంకేతిక పరిజ్ఞానంలో ముందుకు సాగుతున్నప్పటికీ, విలువలు, సంస్కృతి, కుటుంబ బంధాలు, ఆధ్యాత్మిక చైతన్యం కూడా అంతే అవసరం. పూరీ జగన్నాథ రథయాత్ర యువతకు కర్తవ్యనిర్వహణ, సేవాభావం, వినయం, ధర్మపాలన, తల్లిదండ్రుల పట్ల గౌరవం, సమాజానికి బాధ్యత వంటి గొప్ప జీవన పాఠాలను అందిస్తుంది. భగవద్గీతలో శ్రీకృష్ణుడు చెప్పినట్లుగా ఫలితాన్ని ఆశించకుండా ధర్మబద్ధంగా కర్తవ్యాన్ని నిర్వర్తించడమే నిజమైన విజయం. రథం మన శరీరానికి, పగ్గాలు మనస్సుకు, గుర్రాలు ఇంద్రియాలకు, సారథి బుద్ధికి ప్రతీక. బుద్ధిని ధర్మమార్గంలో నడిపిస్తూ భగవంతుని స్మరిస్తూ జీవించినప్పుడే జీవితం సార్థకమవుతుంది. అందువల్ల పూరీ జగన్నాథ రథయాత్రను కేవలం ఒక పండుగగా కాకుండా, ధర్మాన్ని ఆచరించే జీవితయాత్రగా ప్రతి యువకుడు భావించాలి. సనాతన ధర్మం ప్రేమను, సేవను, సహనాన్ని, మానవత్వాన్ని బోధించే విశ్వజీవన విధానం. ఆ విలువలను ఆచరిస్తేనే భారతదేశం ప్రపంచానికి మళ్లీ ఆధ్యాత్మిక గురువుగా నిలుస్తుంది. జగన్నాథ స్వామి రథయాత్ర మనలో భక్తిని మాత్రమే కాదు, బాధ్యతను, ధర్మాన్ని, సేవను, దేశభక్తిని కూడా మేల్కొలిపే మహత్తర ఆధ్యాత్మిక ఉద్యమం.

# దిల్సుఖ్‌నగర్‌లో మాంగళ్య వస్త్రాలయం ఘనంగా ప్రారంభం

ముఖ్య అతిథిగా మీనాక్షి చౌదరి, మలక్పేట్ ఎమ్మెల్యే హాజరు



హైదరాబాద్ : దిల్సుఖ్‌నగర్ ప్రాంత ప్రజలకు మరో కొత్త షాపింగ్ గమ్యస్థానం అందుబాటులోకి వచ్చింది. దిల్సుఖ్‌నగర్ మెయిన్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన మాంగళ్య వస్త్రాలయం శాఖ ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రముఖ సినీ నటి మీనాక్షి చౌదరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆమె రిబ్బన్ కట్ చేసి, దీపం వెలిగించి తన చేతుల మీదుగా షోరూమ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మీనాక్షి చౌదరి మాట్లాడుతూ "మాంగళ్య వస్త్రాలయంలో సాంప్రదాయ మరియు ఆధునిక దుస్తుల విశాలమైన కలెక్షన్ అందుబాటులో ఉంది. దిల్సుఖ్‌నగర్, ఎల్బీనగర్, చైతన్యపురి చుట్టుపక్కల ప్రాంత ప్రజలు ఇక్కడికి వచ్చి సరసమైన ధరల్లో నాణ్యమైన వస్త్రాలను కొనుగోలు చేయాలని" కోరారు. నూతన వ్యాపార సంస్థను ప్రారంభించిన నిర్వాహకులను ఆమె అభినందించారు. కార్యక్రమంలో మలక్పేట్ శాసనసభ్యులు ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. స్థానిక కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, వ్యాపార ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. నిర్వాహకులు మాట్లాడుతూ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులకు, ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. "వినియోగదారులకు అత్యుత్తమ సేవలు, నాణ్యమైన ఉత్పత్తులను అందించడమే మా లక్ష్యం. ప్రారంభోత్సవ సందర్భంగా 7 రోజుల పాటు అన్ని కొనుగోళ్లపై ప్రత్యేక డిస్కౌంట్లు అందిస్తున్నాము" అని తెలిపారు. ఉత్పత్తులు: మాంగళ్య వస్త్రాలయంలో పట్టు చీరలు, డిజైనర్ సారీలు, లెహంగాలు, పంజాబీ డ్రెస్సులు, మెన్స్ వేర్, కిడ్స్ కలెక్షన్ తో పాటు ఎయిర్ కండిషన్డ్ షోరూమ్, ప్రత్యేక ట్రయల్ రూమ్స్, విస్తృత పార్కింగ్ సదుపాయాలు ఉన్నాయి. షోరూమ్ ప్రతిరోజు ఉదయం 10:00 గంటల నుండి రాత్రి 9:30 గంటల వరకు తెరిచి ఉంటుంది.

# క్యాన్సర్ నిర్ధారణ చికిత్స రంగంలో సరికొత్త సాంకేతికత విప్లవం

**- రోబోటిక్ శస్త్రచికిత్స, ఫ్లోరోసెన్స్ గైడెడ్ సర్జరీతో క్యాన్సర్‌కు చెక్**
**- రొమ్ము క్యాన్సర్లో ఫ్లోరోసెన్స్ గైడెడ్ సర్జరీ**
**- యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ సర్జికల్ ఆంకాలజీ ఆంకాలజీ రోబోటిక్ సైన్సెస్ డాక్టర్ చిన బాబు**




**ఖమ్మం, జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ జూలై 17 :** క్యాన్సర్ నిర్ధారణ చికిత్స రంగంలో సరికొత్త సాంకేతికతను అందుబాటులోకి తెచ్చిందని , క్యాన్సర్‌ను నయం చేయడమే కాదు రోగి జీవితాన్ని మరింత మెరుగ్గా మార్చడం కూడా ఆధ ్నిక శస్త్రచికిత్సల లక్ష్యమని హైదరాబాద్ యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ సర్జికల్ ఆంకాలజీ , ఆంకాలజీ రోబోటిక్ సైన్సెస్ డాక్టర్ చిన బాబు పేర్కొన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శు క్రవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ట్యూమర్ బయాలజీపై మెరుగైన అవగాహన పెరగడంతో నేటి క్యాన్సర్ శస్త్రచికిత్సల లక్ష్యం కేవలం వ్యాధిని తొలగించడం మాత్రమే కాకుండా రోగికి మంచి జీవన నాణ్యతను అందిస్తూ పూర్తిగా నయం చేస్తుందన్నారు. అత్యంత ముఖ్యమైన సాంకేతిక ఆవిష్కరణలలో రోబోటిక్ శస్త్రచికిత్స, ఫ్లోరోసెన్స్ గైడెడ్ సర్జరీ ఒకటి అని, ఈ ఆధునిక టెక్నాలజీలు అత్యంత ఖచ్చితత్వం, తక్కువ టిష్యూ డ్యామేజ్, తక్కువ రక్తనష్టం, వేగవంతమైన కోలుకునే అవకాశాలను అందిస్తున్నాయని అన్నారు. హై-డెఫినిషన్ 3డి విజన్, ట్రెమర్ - ఫ్రీ ఇన్స్ట్రుమెంట్స్, మనిషి చేతి కదలికలను అనుకరించే రైస్టెడ్ ఇన్స్ట్రుమెంట్స్ ద్వారా క్లిష్టమైన శస్త్రచికిత్సలను అత్యంత నైపుణ్యంతో నిర్వహించవచ్చునని తెలిపారు. సాధారణంగా చెప్పాలంటే పెద్ద కోతలు లేకుండా కేవలం 8 ఎంఎం చిన్న రంధ్రాల ద్వారా శస్త్రచికిత్స నిపుణుడు తన చేతులు శరీరం లోపల పనిచేస్తున్నట్లుగా ఆపరేషన్ చేయగలుగుతారని, దీని వలన రోగికి తక్కువ నొప్పి, చిన్న మచ్చలు , తక్కువ రక్తనష్టం కలుగుతుందని, ఇంకా స్మార్ట్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) కలయికతో శస్త్రచికిత్సలు మరింత ఖచ్చితంగా, సురక్షితంగా మారుతున్నాయని అన్నారు. మహిళల క్యాన్సర్లలో రోబోటిక్ సర్జరీ ముఖ్యంగా గర్భాశయ, అండాశయ క్యాన్సర్లలో రోబోటిక్ శస్త్రచికిత్స గొప్ప ఫలితాలను ఇస్తోందని, రడికల్ హైస్టెరెక్టమీ, లింఫ్ నోడ్ డిస్సెక్షన్ వంటి క్లిష్టమైన ఆపరేషన్లు సురక్షితంగా చేయవచ్చునని తెలిపారు. గతంలో 4-5 రోజుల ఆసుపత్రి ఉండాల్సి వచ్చేదని, ఇప్పుడు చాలామంది రోగులను 24 గంటల్లోనే డిశ్చార్జ్ చేయవచ్చునని తెలిపారు. యూరాలజీ క్యాన్సర్లలో సరికొత్త మార్పులు ప్రోస్టేట్, బ్లాడర్, కిడ్నీ, అడ్రినల్ ట్యూమర్ల చికిత్సలో రోబోటిక్ టెక్నాలజీ పెద్ద మార్పు తీసుకొచ్చిందని, ప్రోస్టేట్, బ్లాడర్ క్యాన్సర్లలో పెల్విక్ ప్రాంతం చాలా ఇరుక ్గా ఉండటం వల్ల ఓపెన్ సర్జరీ క్లిష్టంగా ఉండేదని, ఇప్పుడు రోబోటిక్ సర్జరీ ద్వారా మెరుగైన నేర్వ్ ప్రెజర్వేషన్ సాధ్యమై, ఉరినరీ కంటినయన్స్, సెక్సువల్ ఫంక్షన్ మెరుగ్గా కాపాడవచ్చునని తెలిపారు. కిడ్నీ క్యాన్సర్లలో అంటే కేవలం ట్యూమర్ ఉన్న భాగాన్ని మాత్రమే తొలగించి , మిగిలిన ఆరోగ్యకరమైన కిడ్నీని కాపాడటం సాధ్యమవుతోందని, దీని వలన పూర్తి కిడ్నీ తొలగించాల్సిన అవసరం తగ్గి, క్యాన్సర్ నియంత్రణలో ఎలాంటి రాజీ లేకుండా మంచి ఫలితాలు సాధించవచ్చునని తెలిపారు. రోగులకు కలిగే ప్రధాన ప్రయోజనాలు తక్కువ నొప్పి, తక్కువ రక్తనష్టం , తక్కువ ఆసుపత్రి రోజులు, త్వరగా పనికి తిరిగి వెళ్లే అవకాశం, మెరుగైన జీవన నాణ్యత, తక్కువ మచ్చలు, కుటుంబ, భావోద్వేగ ఆర్థిక ఒత్తిడి తగ్గడం తదితర ప్రయోజనాలు కలుగుతాయన్నారు. ఈ విధంగా రోబోటిక్, ఫ్లోరోసెన్స్ గైడెడ్ టెక్నాలజీలు క్యాన్సర్ శస్త్రచికిత్సలను కేవలం వ్యాధి నివారణకే పరిమితం చేయకుండా, రోగి జీవన నాణ్యతను కాపాడే దిశగా ముందుకు తీసుకెళ్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ మార్కెటింగ్ మేనేజర్ శ్రీకాంత్ దూడ, ఖమ్మం మార్కెటింగ్ మేనేజర్ బాలరాజు పాల్గొన్నారు.

# వాల్మీకి ఆవాసంలో ఉచిత ఆరోగ్య శిబిరం.




**జగిత్యాల ,జులై17 అక్షర రేఖ న్యూస్ మానేరు సురేష్** ,ఐజగిత్యాల పట్టణములోని సేవా భారతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జగిత్యాల ధరూర్ క్యాంపు లోని వాల్మీకి ఆవాసంలో శుక్రవారం విద్యార్థులకు ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ గుండేటి అర్జున్, చర్మవ్యాధుల నిపుణులు డా. ఎనగందుల నరేష్ ఆవాసం పూర్వ విద్యార్థి డా. నరేంద్ర (అనస్తీసియా ) దంత వైద్య నిపుణులు డా. బాశెట్టి హర్షవర్ధన్ ఆర్.ఎం.పి, పిఎంపీల సంఘం బాధ్యులు డాక్టర్ ధనుంజయ, డాక్టర్ గోపాల చారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆరోగ్య శిబిరంలో విద్యార్థుల ఎత్తు బరువు కొలిచి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్య పరిరక్షణ కోసం తీసుకోవాల్సిన చర్యలు, మంచి ఆహార అలవాట్లు, ముఖ్యంగా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఎలా జాగ్రత్త పడాలో విద్యార్థులకు వివరించారు. ఆవాస విద్యార్థుల కోసం ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను అందజేసిన వైద్యులకు ఆవాస నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆవాస కార్యదర్శి మదన్ మోహన్ రావు, సభ్యులు డాక్టర్ ధనుంజయ, అశోక్ రావు, ఆవాస ప్రముఖ మల్లేశం, సత్యనారాయణ పాల్గొన్నారు.

## శ్రీ సూర్య దనవంతరి దేవాలయం లో ప్రత్యేక కుంకుమ పూజలు.

**అమ్మ వారికి ముడుపు సమర్పణ**

**శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో, చింత కుంట చెరువు దగ్గర, జగిత్యాల కుంకుమ పూజలు**



**జగిత్యాల. జూలై 17 అక్షర రేఖ న్యూస్ మానేరు సురేష్** జగిత్యాల పట్టణం లోని చింతకుంట సమీపంలో కొలువై ఉన్న శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి వారి అధ్వర్యంలో 2026 జులై 17 ఆషాడ మాసం శుక్రవారం తదియ పర్వదినం పురస్కరించుకొని ఆలయంలో ప్రత్యేక పూజాల్లో మాతలు పాల్గొని అమ్మవారికి కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు.కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం అమ్మ వారి ప్రసాదం తాంబూలం ఆలయ పూజారి ఆశీర్వచనములతో బహుకరించారు తదనంతరం భక్తులు అమ్మ వారికి ముడుపులు కట్టారు ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ వొడ్నాల శ్రీనివాస్, మహిళా సభ్యులు వడ్ల గట్ట స్వాతి, జ్యోతి, శోభ, పుష్ప, కవిత, శివాని, అంజలి, గంగమ్మ అర్చకులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ వద్దు.. అంగన్వాడి ముద్దు



**రాయికల్ ప్రతినిధి జూలై 17 అక్షర రేఖ న్యూస్ సురేష్** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని అంగన్వాడీ కేంద్రాలైన 01,02,03 లలో శుక్రవారం ఐ సి డి సి సూపర్వైజర్ మమత ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు ఆరు నెలల నుంచి మూడు సంవత్సరాల పిల్లలకు, మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లలకు బరువులు, ఎత్తులు తీసి తల్లులకు అవగాహన కల్పించి,25 రోజులకు ఇంటికి సరుకులు బియ్యము పప్పు నూనె గుడ్లు, పాలు, బాలామృతం మురుకులు ఇంటికి పంపిణీ చేశారు. అనంతరం ఐ సి డి సి సూపర్వైజర్ మమత మాట్లాడుతూ.. వర్షాకాలం సమీపించినప్పటికీ వాతావరణ మార్పుల కారణంగా ఎండలు ఉన్నందున పిల్లలు, తల్లులు తీసుకొనవలసిన జాగ్రత్తలు ఎక్కువసార్లు పానీయాలు వాటరు కొబ్బరి నీళ్లు తాగించవలెనని, తల్లులకు అవగాహన కల్పించారు.. ఈ కార్యక్రమంలో ఐ సి డి సి సూపర్వైజర్స్ మమత, అంగన్వాడి టీచర్స్ సుమలత,వనిత, రజిత ఆయమ్మలు ,గర్భవతులు బాలింతలు, తల్లులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## భూగర్బ జలాలు పెంచాలి నీటిని వృధా చేయకండి

**ప్రతి నీటి బొట్టు విలువైనది**

**మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ**



**ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖ జూలై 17 వైరా** వైరా మున్సిపాలిటీ పరిధిలో 1వ వార్డు, బి.సి. కాలనీ లో "జల్ సంచయ్ జన్ భాగిధారి" (జే.ఎస్.జే.బి) 3.0 కార్యక్రమంనిర్వహించారు. జల్ సంచయ్ జన్ భాగిధారి (జే.ఎస్.జే.బి) 3.0 కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలిఅని మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్ర కళ పేర్కొన్నారు .వైరా మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలందరికీ శుక్రవారం కార్యక్రమంలో భాగంగా వారు పాల్గొని మాట్లాడుతూ, భారత ప్రభుత్వ జలశక్తి మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న జల్ సంచయ్ జన్ భాగిధారి (జే.ఎస్.జే.బి) 3.0 కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతిపౌరుడు తనవంతు బాధ్యతగా పాల్గొనవలసిందిగా మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ తెలిపారు ఈసందర్భంగా వైరా మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు, ప్రజాప్రతినిధులు, విద్యాసంస్థలు, వ్యాపారసంస్థలు, స్వచ్ఛందసంస్థలు మరియు యువత అందరూ ఈకార్యక్రమంలో చురుకుగా పాల్గొని వర్షపు నీటిసంరక్షణ చర్యలను చేపట్టాలని, ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని, నీటివృథానునివారించాలని, భూగర్భజలాలనుపెంపొందించాలని, చెరువులు పరిరక్షించాలని, ప్రతిఇంటిలో వర్షపునీటిసంరక్షణవ్యవస్థలనుఏర్పాటుచేసుకోవాలని విజ్ఞప్తి చేసారు.ప్రతి ఇంటివద్ద వర్షపు నీటి సంరక్షణ చర్యలు చేపట్టడం ద్వారా భూగర్భ జలమట్టం పెరుగుటకు, భవిష్యత్ తరాలకు తగిన నీటి భద్రత కల్పించుటకు మరియు పర్యావరణ పరిరక్షణకు మనమందరం తోడ్పడవచ్చు.నీటిప్రతిబొట్టుఅమూల్యమైనది. భవిష్యత్తరాలకు నీటిభద్రతను కల్పించాలంటే ప్రతిపౌరుడు బాధ్యతతో వ్యవహరించి నీటిసంరక్షణలో భాగస్వామి కావాలి. ప్రజల సహకారంతోఈకార్యక్రమంవిజయవంతమవుతుందని, అందరూ స్వచ్ఛందంగా పాల్గొని "జల్ సంచయ్ జన్ భాగిధారి" కార్యక్రమాన్ని విజయవంతంచేయాలనివిజ్ఞప్తిచేయడమైనది. ఈప్రజాఉద్యమాన్నివిజయవంతంచేయడానికివైరామున్సిపాలిటీతో కలిసి ప్రతిపౌరుడు స్వచ్ఛందంగా పాల్గొని నీటిసంరక్షణకుకట్టుబడిముందుకురావలసిందిగామున్సిపల్కమీషనర్ విజ్ఞప్తిచేస్తున్నారు. నీటిని ఆదా చేద్దాం -- భావితరాలకుభద్రతకల్పిద్దాం."మున్సిపల్ కమీషనర్ మరియు మున్సిపల్చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒకటో వార్డు కౌన్సిలర్ మోర్ శ్రీకాంత్ మున్సిపల్ మేనేజర్ సుధీర్ వార్డు ప్రజలు మరియు మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు

# శ్రీ మొల్ల స్వచ్ఛంద సేవ సంస్థ నూతన కమిటీ ఎన్నిక

**?మణుగూరు, జూలై 17 (అక్షర రేఖ ప్రతినిధి రాజేష్):** శ్రీ మొల్ల స్వచ్ఛంద సేవ సంస్థ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం మణుగూరులో ఎన్నుకోవడం జరిగింది. సంస్థ వ్యవస్థాపకులు చెరుకుపల్లి ఉపేందర్ రావు ఈ నూతన కమిటీని అధికారికంగా ప్రకటించారు. ?నూతన కార్యవర్గ వివరాలు: ?గౌరవ అధ్యక్షులు: గురజాల శ్రీనివాసులు ప్రజాపతి ?గౌరవ సలహాదారులు: గంగాధర వీరయ్య, బీరం సుధాకర్ రెడ్డి, ఇండ్ల లక్ష్మణ్, వరలక్ష్మి ?అధ్యక్షులు: దండా నరసింహారావు ?ప్రధాన కార్యదర్శి: ఉప్పాడ అనిత ?ఉపాధ్యక్షురాలు: తమ్మిశెట్టి రమాదేవి ?కోశాధికారి: రాయపూడి సత్యనారాయణ
?సహాయ కార్యదర్శులు: గుడిమెట్ల బాలకృష్ణ, పిట్టల రజిత, పూజారి జ్యోతి, పేర్ల శ్రీలక్ష్మి, ఉమ, రాధారపు రఘురాజ్, సముద్రాల నగేష్ ?ప్రచార కార్యదర్శులు: బత్తుల సుజాత, పేర్ల రజిత ?సంస్థ సేవా కార్యక్రమాలు ?గత నాలుగు సంవత్సరాలుగా శ్రీ మొల్ల స్వచ్ఛంద సేవ సంస్థ పలు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ, ప్రభుత్వ అధికారుల మరియు ప్రజాప్రతినిధుల మన్ననలను పొందుతోంది. ముఖ్యంగా ? విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ, వేసవిలో చలివేంద్రాల ఏర్పాటు. ?మహిళా సంక్షేమం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా గౌరవంపై అవగాహన కల్పించడం మరియు ప్రతిభావంతులను సన్మానించడం. ?పర్యావరణ హితం: పర్యావరణ పరిరక్షణలో భాగంగా వేలాది మట్టి గణపతులను పంపిణీ చేయడం. పద్మశ్రీ వనజీవి రామయ్య ఆశయాలతో మొక్కలు నాటడం, విద్యార్థుల పుట్టినరోజున మొక్కలు నాటే కార్యక్రమాలను ప్రోత్సహించడం. ?వృద్ధుల సంక్షేమం నిస్సహాయ స్థితిలో ఉన్న వృద్ధులకు సంస్థ తరపున అండగా నిలవడం. ?ఈ సందర్భంగా గౌరవ సలహాదారులు బీరం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, తన అనుభవంతో సంస్థ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానని తెలిపారు. నూతన అధ్యక్షులు దండా నరసింహారావు మాట్లాడుతూ, సభ్యులందరి సహకారంతో సంస్థను మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తానని పేర్కొన్నారు. ?ఈ కార్యక్రమంలో జిమ్మిడి రమాదేవి, సరస్వతి, ఉపేంద్ర, వెంకటరమణ, సుగుణ, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**తరిగొప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వగలబోయిన యాదగిరి గౌడ్.**



**తరిగొప్పుల(అక్షర రేఖ)జూలై:17** జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను అనారోగ్య బాధితులకు . తరిగొప్పుల మండల అధ్యక్షులు వగలబోయిన యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అక్కరాజుపల్లి, అబ్దుల్నాగారం, తరిగొప్పుల, గ్రామాల్లో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేయడం చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ పేదల సంక్షేమం విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎలాంటి రాజీ పడడం లేదన్నారు. తీవ్రమైన అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా సకాలంలో ఆర్థిక సహాయం అందిస్తూ ప్రభుత్వం అండగా నిలుస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో, తరిగొప్పుల గ్రామ సర్పంచ్ శ్రీమతి అర్జుల జ్యోతి మధుసూదన్ రెడ్డి,అబ్దుల్ నాగారం గ్రామ సర్పంచ్ కావటి సుధాకర్, చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అర్జున పోసి రెడ్డి, జనగామ జిల్లా కార్యదర్శి బృంగి శివకుమార్, జనగామ జిల్లా కార్యదర్శి దామెరలుక, తరిగొప్పుల మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎరవెల్లి పోచయ్య, తరిగొప్పుల మండల ఉపాధ్యక్షులు సిరిగిరి దాసు , తరిగొప్పుల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అర్జుల అరుణ్ రెడ్డి గారు ,అక్కరాజుపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు జొన్నగోని నర్సింహులు ,జనగామ జిల్లా కార్యదర్శి గోరంతల వీరన్న, మండల మాజీ ప్రధాన కార్యదర్శి పల్చని రమేష్, అక్క రాజు పల్లి కంటెస్టెంట్ సర్పంచ్ తాటి శ్రీనివాస్,. కుమారస్వామి, గాలిరాజు, అబ్దుల్ నాగారం గ్రామ సర్పంచ్ కావటి సుధాకర్,మండల బీసీల అధ్యక్షులు మంద చంద్రయ్య, తరిగొప్పుల మండల ప్రధాన కార్యదర్శి మచ్చ నిత్యానందం, తరిగొప్పుల గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఖాతా పౌలు గారు ,తరిగొప్పుల మండల మాజీ ప్రధాన కార్యదర్శి పింగిలి ఇంద్రారెడ్డి, తరిగొప్పుల గ్రామ వార్డు నెంబర్ చెన్నూరి సబీనా సుధాకర్, దామర కిరణ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంకం సత్తయ్య , తూర్పాటి విజయ్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాడి పశువుల కొనుగోలు ప్రక్రియ పూర్తి పారదర్శకంగా, నిబంధనల మేరకు నిర్వహించాలి...

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**పాడి పశువుల కొనుగోలుకు ఎస్ఓపీ ఖరారు చేసి**

**ప్రతి మండలంలో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలి**



**ఖమ్మం, జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ జూలై - 17** ఇందిరా మహిళా డెయిరీ పథకం అమలులో పరిపాలనా వ్యయాలను నియంత్రిస్తూ, నాణ్యత, పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇందిరా మహిళా డెయిరీ పథకం అమలుపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ లబ్ధిదారుల జాబితా ఖరారైన వెంటనే సంబంధిత కార్పొరేషన్ల ద్వారా రుణాల మంజూరు ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. రుణాలు మంజూరైన వెంటనే ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు పాడి పశువుల కొనుగోలు ప్రక్రియను చేపట్టాలని సూచించారు. పాడి పశువుల కొనుగోలు ప్రక్రియలో లబ్ధిదారుల భాగస్వామ్యం తప్పనిసరిగా ఉండాలని, లబ్ధిదారులు పరిశీలించి ఆమోదించిన పశువులనే కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. కొనుగోలు బృందంలో లబ్ధిదారులతో పాటు అనుభవజ్ఞులైన పశువైద్యులు, సంబంధిత అధికారులు మాత్రమే పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పరాస్ కుమార్, డిఆర్డిఓ శ్రీరామ్, జిల్లా బీసీ అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఎం.డి. ముజాహిద్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి.పురంధర్, ఎంపీడీవోలు, ఏపీఎంలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులకు అనుబంధ సంఘం అధ్యక్షులకు ఆహ్వానం జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటీ అధ్యక్షుడు

**నూతి సత్యనారాయణ గౌడ్**



**ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ జులై 17** జిల్లా కాంగ్రెస్ నాయకులకు, అనుబంధ సంఘ అధ్యక్షులకు, జిల్లా, నగర కాంగ్రెస్ కమిటి సభ్యులకు, ప్రస్తుత, మాజి ప్రజా ప్రతినిధులకు, ప్రజాస్వామ్యవాదులకు, కార్యకర్తలకు అభిమానులకు మనవి జిల్లా కాంగ్రెస్ కమిటీ అద్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన రేపు ది 18-07-2026 న ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 04.00 గంటల వరకు జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో నిరాహారదీక్ష కార్యక్రమం భారతదేశ యువత పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కేంద్ర (బీజేపీ) ప్రభుత్వానికి వ్యతిరేకంగా భారతదేశ యువత సమస్యల పై వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా యువజన గళం వినిపించేందుకు లోక్ సభ పక్షనేత గౌరవ శ్రీ రాహుల్ గాంధీ అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఛాత్రోన్ కి గూంజ్ కార్యక్రమంలో భాగంగా ఏ ఐ సి సి ఆదేశానుసారం, టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ మరియు ఏ ఐ సి సి కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ పిలుపు మేరకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన రేపు ది 18-07-2026 న ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 04.00 గంటల వరకు జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో నిరాహారదీక్ష కార్యక్రమం కావున శ్రేణులు అందరు సకాలంలో విచ్చేసి కార్యక్రమమును జయప్రదం చేయగలమనవి

## గురుకుల పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేశిన జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



**జగిత్యాల,జులై 17, అక్షర రేఖ న్యూస్ మానేరు సురేష్** మేడి పెల్లి మండలకేంద్రం లో సాంఘిక సంక్షేమ పాఠశాల (గురుకులం)ను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా సాంఘిక సంక్షేమ పాఠశాల (గురుకులం )లో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, భోజన నాణ్యత, పరిశుభ్రత, వంటశాల నిర్వహణపై వివరాలు తెలుసుకున్నారు విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న ఆహారం నాణ్యత, రుచిపై అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. భోజనం సక్రమంగా, సమయానికి అందుతున్నదా అనే అంశాన్ని కూడా పరిశీలించారు. డైట్ మెను, వంటగది పరిశుభ్రత, నీటి వినియోగం, నిల్వ, కిచెన్ షెడ్ విధానాలపై ప్రత్యేకంగా పరిశీలించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా వారికి అందించే భోజనం నాణ్యంగా, పోషకాహార ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని తెలిపారు. వంటశాలల్లో పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని, నాణ్యమైన పదార్థాలతో ఆహారం సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. సంక్షేమ పాఠశాలల్లో మెనూ సమర్థవంతంగా అమలు కావాలని అన్నారు. విద్యార్థులకు సురక్షితమైన, శుభ్రమైన వాతావరణంలో భోజనం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈ పరిశీలనలో కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి, సంక్షేమ అధికారి కె. రాజ్ కుమార్, జిల్లా విద్యాధికారి కె. రాము, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ కన్నం హరిణి, తహసీల్దార్, ఎంపిడివో, మండల విద్యాధికారి, పాఠశాల ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు మరియు తదితరులు ఉన్నారు.

## పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

**పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ**




**జగిత్యాల, జులై17, అక్షర రేఖ న్యూస్ మానేరు సురేష్** నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలనే డిమాండ్ తో ప్రజల మద్దతు కూడగట్టాలని, టీ ఎస్ సీ పీ ఎస్ ఈ యు ఆధ్వర్యంలో నిర్వహించనున్న జనజాగరణ బస్సు యాత్రకు మద్దతుగా స్థానిక ఓల్డ్ హైస్కూల్ జగిత్యాల్లో గోడ పత్రికను పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు యాల్ల అమర్నాథ్ రెడ్డి ఆవిష్కరించారు. టీ ఎస్ సి పి ఎస్ ఈ యు రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం స్థిత ప్రజ్ఞ చేపట్టిన బస్సు యాత్ర తెలంగాణలోని అన్ని జిల్లాల గుండా జరుగుతుందని, మన జగిత్యాల జిల్లాలో ఈనెల 25, 26 తేదీలలో జన జాగరణ బస్సు యాత్రకు పెద్ద ఎత్తున ఉపాధ్యాయ ఉద్యోగులు హాజరై మద్దతు తెలిపాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ సిపిఎస్ ఈ యు నాయకులు గంగాధరి మహేష్, మహేష్ గౌడ్, భోగ శ్రీనివాస్, పి ఆర్ టి యు టి ఎస్ నాయకులు ఏవియన్ రాజు, వెంకటేశం, చంద్ర ప్రకాష్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, వసంత, శ్రీదేవి, విద్యాదేవి, పద్మ, అనుజ, మాధవి, రమాదేవి, విజయ, అనిల్ రావ్, శ్రీధర్, వెంకటేశ్వరరావు, పరమేశ్వర్, సునీల్, రాజ్ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## కండ్లపల్లి చెరువు మరమ్మతులు వేగవంతం చేయాలి ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



**జగిత్యాల, జూలై 17, అక్షర రేఖ న్యూస్ మానేరు సురేష్** జగిత్యాల పట్టణం లోని కండ్లపల్లి పెద్ద చెరువు మరమ్మతుల పనులను త్వరితగతిన పూర్తి చేసి రైతుల ఆందోళనకు ముగింపు పలకాలని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అధికారులను సూచించారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కండ్లపల్లి పెద్ద చెరువు శివారు వార్డుల రైతులు, ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యేను కలిసి చెరువు కట్ట దెబ్బతిన్న ప్రాంతాన్ని అత్యవసరంగా మరమ్మతు చేయాలని వినతిపత్రం అందజేశారు. దీనిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే రైతులతో కలిసి ఇరిగేషన్ ఈఈ ఏహెచ్ ఖాన్‌ను వారి కార్యాలయంలో కలిసి పరిస్థితిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర డ్యామ్ సేఫ్టీ అధికారులు ఇప్పటికే చెరువు కట్టను పరిశీలించారని, మరమ్మతులు పూర్తయ్యే వరకు చెరువులో నీటి నిల్వలు తక్కువగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారని తెలిపారు. మరమ్మతుల కోసం టెండర్లు ఇప్పటికే పిలిచినట్లు తెలిసిందని, పనులు వేగవంతం చేయాలని డీఈ, ఈఈ అధికారులతో చర్చించినట్లు చెప్పారు. అలాగే చీఫ్ ఇంజనీర్ సుమతితో ఫోన్‌లో మాట్లాడినట్లు పేర్కొంటూ, ఇరిగేషన్ శాఖ మంత్రి, ఈఎన్‌సీతో కూడా చర్చించి పనులు త్వరగా పూర్తి అయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతిపాదనలు పంపే విషయంలో అధికారులు ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతుల సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ తమ పూర్తి మద్దతు ఉంటుందని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు గజంగి నందయ్య, ఏఎంసీ చైర్మన్ గడ్డం నారాయణరెడ్డి, సమిండ్ల శ్రీనివాస్, తోట మల్లికార్జున్, కౌన్సిలర్లు కూతురు రాజేష్, ఏనుగుల లావణ్య రాజేందర్, కూతురు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## గోవిందారం గ్రామంలో గొర్రెలకు బ్లూటంగ్ వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం



**జగిత్యాల,జులై :17, అక్షర రేఖ న్యూస్ మానేరు సురేష్** జగిత్యాల జిల్లా భీమారం మండలం లోని గోవిందారం గ్రామం లో పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గోవిందారం గ్రామంలో గొర్రెలకు బ్లూ టంగ్ (నీలి నాలుక/సొల్లు) వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పశువైద్య అధికారి బద్దం రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ బ్లూ టంగ్ వ్యాధి నుంచి గొర్రెలను రక్షించడానికి టీకాలు వేయించుకోవాలని సూచించారు పశుసంపాదను సంరక్షించడం ద్వారా రైతుల ఆర్థికభివృద్ధి కి తొడపడవచ్చాని ఇటువంటి ఆరోగ్య పరిరక్షణ కార్యక్రమాలకు అందరూ సహకరించాలని కోరారు కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీమతి పుల్లూరి ఉమారాణి దేవయ్య పశువైద్య అధికారులు వార్డు సభ్యులు తోట అనిల్ శివనూరి మల్లేశం వనపర్తి నవీన్ జక్కుల సత్తవ్వ రైతులు భూపతి అనిల్ మరియు గ్రామంలోని గొర్రెల పెంపకందారులు రేపాక రాజం భూపతి కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసును ఛేదించిన రెబ్బెన పోలీస్..

**-సీఐ ఎం. సంజయ్**




**రెబ్బెన, (అక్షర రేఖ) :** కుమురంభీం-ఆసిఫాబాద్ జిల్లా, రెబ్బెన పోలీస్ స్టేషన్ పరిధిలో నారాయణపూర్ గ్రామ శివారులో జరిగిన వేమునూరి స్వామి హత్య కేసును పోలీసులు వేగంగా ఛేదించి నిందితులను అరెస్ట్ చేసి, రిమాండ్ కు పంపించారు. రెబ్బెన సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం.సంజయ్ తెలిపిన వివరాల ప్రకారం... తేదీ 15 జులై 2026 న తన భర్తను హత్య చేశారు అని ఫిర్యాదు చేసిన వేమునూరి దేవల ఫిర్యాదు మేరకు రెబ్బన ఎస్సై వెంకటకృష్ణ ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేశారు. మృతుడు వేమునూరి స్వామి బంధువైన వైష్ణవి అనే యువతి కుటుంబ అనుమతి లేకుండా ఇంటి నుండి వెళ్లిపోవడం వల్ల కుటుంబ సభ్యుల మధ్య తీవ్ర మనస్తాపం నెలకొంది. ఈ ఘటనకు వేమునూరి స్వామే కారణమని భావించిన ఇస్గం మండలం రాసపల్లి గ్రామానికి చెందిన ఇరుగురాల వెంకటేష్ అతని అన్న ఇరుగురాల తిరుపతి ప్రతీకార భావంతో అతనిని హత్య చేయాలని పథకం రచించారు. ఈ క్రమంలో 14-07-2026 రాత్రి 11.50 నారాయణపూర్ గ్రామానికి వెళ్లి, వేమునూరి స్వామిని ఇంటి బయటకు పిలిచి మోటార్ సైకిల్‌పై గ్రామ శివారుకు తీసుకెళ్లారు. అక్కడ ఇద్దరూ కలిసి కత్తితో విచక్షణారహితంగా దాడి చేసి హత్య చేశారు. అనంతరం నేరానికి ఉపయోగించిన కత్తిని సంఘటన స్థలం సమీపంలో పడవేసి, రక్తపు మరకలతో ఉన్న దుస్తులు మొబైల్ ఫోన్లను ఆధారాలు నశింపజేయాలనే ఉద్దేశంతో వాగులో పడవేశారు. సంఘటన అనంతరం పరారయ్యారు. పరారీలో ఉన్న నిందితులు తేదీ 17.07.2026 న కాగజ్‌నగర్ క్రాస్ రోడ్ వద్ద పోలీసులు నిర్వహిస్తున్న వాహనాల తనిఖీలో అనుమానాస్పదంగా కనిపించారు. పోలీసులు వారిని ఆపేందుకు ప్రయత్నించగా తప్పించుకునేందుకు యత్నించినప్పటికీ వెంబడించి అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితులు హత్యకు ఉపయోగించిన బజాజ్ పల్సర్ మోటార్ సైకిల్ రక్తపు మరకలతో ఉన్న దుస్తులు మరియు కేసుకు సంబంధించిన ఇతర ఆధారాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వాహనంపై లభించిన రక్తపు మరకలను క్లూస్ బృందం సేకరించింది. నిందితులు చూపించిన ప్రదేశం నుండి నేరానికి ఉపయోగించిన కత్తిని కూడా స్వాధీనం చేసుకున్నారు. రెబ్బెన సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం సంజయ్ దర్యాప్తు చేసి, వేము నూరి స్వామి హత్యకు కారకులైన ఇరుగురాల వెంకటేష్ తిరుపతి లను ఈరోజు రెబ్బెన పోలీసులు అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు.

అక్షర రేఖ

శనివారం 18 జూలై 2026

# ఎల్ నినో ప్రభావంతో రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాలి..

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

కూసుమంచి మండలం పోచారం గ్రామంలోని పోలాలలో

రైతులకు ఎల్ నినో ప్రభావాన్ని వివరించిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖా న్యూస్ కూసుమంచి, జూలై-17:** ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నందున రైతులు నీటి సామర్థ్యాన్ని బట్టి తక్కువ రోజుల్లో దిగుబడినిచ్చే పంటలను సాగు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం పోచారం గ్రామంలో ఎల్ నినో ప్రభావం కారణంగా జిల్లా రైతాంగంలో నెలకొన్న ఆందోళన తొలగించేందుకు జిల్లా కలెక్టర్ పొలం బాట పట్టారు. రైతులతో మాట్లాడి వర్షాభావ పరిస్థితులు కారణంగా ఎదురయ్యే ఇబ్బందులు వివరించారు. వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలు పండించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, రైతులు బోరు బావుల నీటి సామర్థ్యాన్ని బట్టి ప్రత్యామ్నాయ పంటలను సాగు వైపు మొగ్గు చూపాలని అన్నారు. జూన్ నెల నుంచి ఇప్పటి వరకు జిల్లాలో తక్కువ శాతం వర్షపాతం మాత్రమే నమోదైనందున, భూగర్భ జలాలపై ఒత్తిడి పెరిగే అవకాశం ఉందన్నారు. అందువల్ల రైతులు తమ బోరు బావుల్లో అందుబాటులో ఉన్న నీటి సామర్థ్యాన్ని అంచనా వేసుకుని, అధిక నీరు అవసరమయ్యే పంటల విస్తీర్ణాన్ని తగ్గించి, స్వల్పకాలిక పంటలను సాగు చేయడం ఉత్తమమని సూచించారు. ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా కురిసే అవకాశం ఉందని వరిసాగుకు బదులు ఆరుతడి పంటలు సాగు చేయాలని తెలిపారు. రిజర్వాయర్లలో నీటి నిల్వలు తక్కువగా ఉన్నాయని, వరి సాగు చేసి రైతులు నష్టపోకుండా ఉండేందుకు అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లాలో ఎక్కడ యూరియా కొరత లేదని కావాలసిన నిల్వలు ఉన్నాయని అన్నారు ఈ కార్యక్రమంలో కూసుమంచి తహసిల్దార్ డి. సైదులు, మండల వ్యవసాయ అధికారిణి ఆర్. వాణి, అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద వెంకటగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి..

వీవశీ కు పిడిఎస్యు ఖమ్మం జిల్లా నాయకులు వినతి



**ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ జులై 17** ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం లో ఉన్న పెద్ద వెంకటగిరి ఉన్నత పాఠశాలలో నెలకొన్న సమస్యల్ని పరిష్కరించాలని ఎంఈఓ శ్రీనివాస్ గారికి వినతి పత్రం అందజేసిన పిడిఎస్యు జిల్లా నాయకులు. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు టి. లక్ష్మణ్ వారితో మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో పాలేరు నియోజకవర్గం లో ఉన్న పెద్ద వెంకటగిరి ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు అనేక సమస్యలతోటి సతమవుతమవుతున్నారని, ఎటువంటి వసతులు లేని విద్యను కొనసాగిస్తున్నారని వారు తెలియజేశారు. పాఠశాలలో కాంపౌండ్ వాల్ లేకపోవడం వల్ల అక్కడ చదువుతున్న విద్యార్థులకు అనేక ఇబ్బందులు అవుతున్నాయని పాములు రావడం, అక్కడ ఉన్న పశువులు విద్యాసంస్థలకు లోపలికి వచ్చి విద్యార్థులకు ఇబ్బందులు కలగజేయడం. ఆ ఉన్నత పాఠశాలలో ఉన్న బాయ్స్ టాయిలెట్స్ లేకపోవడం. అదేవిధంగా అక్కడ చదువుకుంటున్న సుమారుగా 250 మంది విద్యార్థులకు తాగునీరు లేకపోవడం ప్రధాన సమస్యలుగా మారాయి. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి సాదిక్, జిల్లా నాయకులు సందీప్, ప్రదీప్, మనోజ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## సర్ ప్రక్రియ పారదర్శకంగా,సజావుగా జరిగేలా అప్రమత్తంగా వ్యవహరించాలి...

ఇల్లందు నియోజకవర్గ కో.ఆర్డినేటర్,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..



**ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ జూలై 17** ఖమ్మం జిల్లా ఇల్లందు నియోజకవర్గం కామేపల్లి మండలం లోని సాతానిగూడెం,ముచ్చర్ల గ్రామాలలో ఇల్లందు నియోజకవర్గ ా×= కో-ఆర్డినేటర్,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పర్యటించారు..ఈ సందర్భంగా ఆయా గ్రామాల బీఎల్‌ఏ లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించి,సర్ ప్రక్రియ పారదర్శకంగా సజావుగా జరిగేలా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు..ప్రతి ఓటు ఎంతో విలువైనదని,అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూడాలని పేర్కొన్నారు..సర్ ప్రక్రియకు సంబంధించిన జరుగుతున్న పనితీరును పరిశీలించి, వివరాలను అడిగి తెలుసుకున్నారు...ఓటు ప్రతి పౌరుడికి రాజ్యాంగబద్ధమైన హక్కు అని,ఓటరు జాబితాలో పేరు రాజ్యాంగబద్ధమైన హక్కు అని,ఓటరు జాబితాలో పేరు లేకపోతే ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పోందడంలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందన్నారు..

# రిజర్వ్డ్ స్థానాలపై కమలం గురి



**హైదరాబాద్ :** రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో ఎలాగైనా అధికారాన్ని హస్తగతం చేసుకోవాలని బీజేపీ సరికొత్త రాజకీయ వ్యూహానికి తెరలేపింది. ఎస్సీ మోర్చా సమావేశంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు చేసిన వ్యాఖ్యలు ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. తెలంగాణలో అధికార పీఠాన్ని దక్కించుకోవాలంటే ఎస్సీ రిజర్వ్డ్ నియోజకవర్గాల్లో గెలుపే అత్యంత కీలకమని, ఆ స్థానాలను టార్గెట్ చేస్తూనే పార్టీ శ్రేణులు పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.తెలంగాణ రాజకీయ ముఖచిత్రంలో దళిత ఓటర్లు అత్యంత నిర్ణయాత్మక శక్తిగా ఉన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న స్థానాల ప్రకారం చూస్తే, మొత్తం 119 అసెంబ్లీ స్థానాల్లో 19 స్థానాలు షెడ్యూల్డ్ కులాలకు రిజర్వ్ చేయబడ్డాయి. అలాగే మొత్తం 17 లోక్‌సభ స్థానాల్లో 3 స్థానాలు ఎస్సీలకు రిజర్వ్ అయి ఉన్నాయి. నియోజకవర్గాల పునర్విభజన జరిగితే ఇవి డబుల్ అయ్యే అవకాశం ఉంది.గత అసెంబ్లీ ఎన్నికల్లో ఈ రిజర్వ్డ్ స్థానాల్లో కాంగ్రెస్ ఏకపక్షంగా 14 స్థానాలను గెలుచుకోగా? బీజేపీ మాత్రం ఆశించిన స్థాయిలో ప్రభావం చూపలేకపోయింది. అందుకే, ఈసారి ఆ పొరపాట్లను సరిదిద్దుకుని, క్షేత్రస్థాయి నుంచి పక్కా ప్లాన్‌తో వెళ్లాలని కమలదళం భావిస్తోంది.ఎస్సీ స్థానాలపై బీజేపీ కన్నేయడానికి అనేక కారణాలున్నాయి. రాష్ట్రంలో దాదాపు ప్రతీ నియోజకవర్గంలోనూ దళిత ఓటర్లు గెలుపోటములను శాసించే స్థాయిలో ఉన్నారు. ఈ వర్గాన్ని తమ వైపు తిప్పుకోకుండా తెలంగాణలో అధికారం సాధించడం అసాధ్యమని బీజేపీ అగ్రనాయకత్వం గుర్తించింది. బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తుంది, రిజర్వేషన్లను రద్దు చేస్తుంది.. అంటూ కాంగ్రెస్ చేస్తున్న ప్రచారాన్ని బలంగా తిప్పికొట్టడం బీజేపీ ప్రధాన ఉద్దేశం. జమ్మూ కాశ్మీర్‌లో ఆర్టికల్ 370ని రద్దు చేయడం ద్వారానే అక్కడ దళితులకు రాజ్యాంగబద్ధమైన రిజర్వేషన్లు లభించాయని, రిజర్వేషన్లను కాపాడిన హిస్టరీ కేవలం బీజేపీదేనని ప్రజల్లోకి తీసుకెళ్లాలని భావిస్తోంది.ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపట్టిన మూసీ సుందరీకరణ ప్రాజెక్టు వల్ల పేద దళిత బస్తీల ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని, వారికి సరైన పునరావాసం కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందనే విమర్శను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని బీజేపీ ప్లాన్ చేస్తోంది. దళితులను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నారనే భావనను కలిగించడం ద్వారా కాంగ్రెస్ మైలేజ్‌ను తగ్గించవచ్చనేది కమలనాథుల వ్యూహం.రాబోయే రోజుల్లో ఎస్సీ నియోజకవర్గాల్లో జెండా ఎగరేయడానికి బీజేపీ ఒక పక్కా రోడ్ మ్యాప్‌ను సిద్ధం చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. బూత్ స్థాయి నుంచి ఎస్సీ మోర్చా కార్యకర్తలను యాక్టివ్ చేయడం, ప్రతీ దళిత వాడలోనూ స్థానిక సమస్యలపై పోరాటాలు చేయడం ఇందులో భాగం. మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న దళిత సంక్షేమ పథకాలు (ముద్రా లోన్లు, స్టాండప్ ఇండియా, పీఎం ఆవాస్ యోజన వంటివి) లబ్ధిదారుల ఇళ్లకు చేరేలా డోర్-టు-డోర్ క్యాంపెయిన్ నిర్వహించేందుకు పార్టీ సిద్ధమవుతోంది. దేశంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ వంటి దళిత, గిరిజన వర్గాలకు అత్యున్నత పదవులు కల్పించిన ఘనత బీజేపీదేనని చాటిచెప్పడం ద్వారా దళితులలో నమ్మకాన్ని పెంచాలని భావిస్తోంది.మొత్తానికి, గత ఎన్నికల అనుభవాలను దృష్టిలో పెట్టుకుని, ఈసారి ఎస్సీ స్థానాలపై ప్రత్యేక ఫోకస్ పెట్టిన బీజేపీ.. తెలంగాణలో తన పొలిటికల్ మైలేజ్‌ను పెంచుకోవడానికి గట్టిగానే ప్లాన్ చేస్తోంది. రాబోయే రోజుల్లో ఈ వ్యూహాలు ఎంతవరకు వర్కవుట్ అవుతాయో చూడాలి

## ప్రతిష్టాత్మక ఐఐటి ఖరగ్‌పూర్‌లో ప్రవేశం పొందిన..

ఖమ్మం జిల్లా గిరిజన విద్యార్థిని...



**ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖ జూలై 17** ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం గైగోళ్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని హత్య తండాకు చెందిన తెలంగాణ విద్యార్థి ఉద్యమ నాయకుడు బాదావత్ లక్ష్మణ్ నాయక్ కూతురు బాదావత్ మాన్విత, దేశంలోని అత్యున్నత విద్యా సంస్థలలో ఒకటైన ఐఐటి ఖరగ్‌పూర్ లో బీటెక్ ప్రవేశం సాధించి జిల్లా ప్రజలకు గర్వకారణంగా నిలిచింది. బాదావత్ లక్ష్మణ్ నాయక్, విజయలక్ష్మి దంపతుల కుమార్తె అయిన మాన్విత జేఈఈ అడ్వాన్స్‌డ్--2026లో ప్రతిభ కనబరిచి ఐఐటి ఖరగ్‌పూర్‌లో మెకానికల్ ఇంజినీరింగ్ విభాగంలో సీటు పొందింది. గ్రామీణ, గిరిజన ప్రాంతానికి చెందిన విద్యార్థిని ఈ ఘనత సాధించడం విశేషమని పలువురు అభినందించారు. మాన్విత విజయం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని, కృషి, పట్టుదల ఉంటే ఏ లక్ష్యాన్నైనా చేరుకోవచ్చని ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు హర్షం వ్యక్తం చేశారు...

## శ్రీ కోట మై సమ్మ తల్లి శాఖంబారి అమ్మ వారి అలంకరణ



**ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖ జూలై 17 తల్లాడ** తల్లాడ ఉన్న ఈ కోట మైసమ్మ తల్లికి ఆషాడ మాసం నెలలో ఈరోజు దివ్య అలంకరణతో ముస్తాబు చేశారు ఈరోజు అలంకరణ బాలనాగు భారతి కుటుంబ సభ్యులు చే నిర్వహించారు. శాఖంబరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు ఆషాడ మాసం లో శుక్రవారం అర్చకులు అమ్మవారిని వివిధ రకాల పండ్లు కూరగాయలతో సుందరంగా అలంకరించారు అమ్మవారిని దర్శించుకునేందుకు మండలంలోని ఇతర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు శాఖాంబరి అనేది సరైనది . ఇది అమ్మవారి పేరు మరియు ఆషాడ మాసంలో మంచిగా వర్షాలు పడి కరువు కాటకాలు రాకూడదని అమ్మవారి కూరగాయలతో శాఖాంబరి అలంకారం చేసి పూజలు చేస్తారు శాకములు అంటే కూరగాయలు అంబరము అంటే వస్త్రము శాకములే వస్త్రముగా అంబరము కలిగినదని అర్థమని అర్చకులు వివరించారు భక్తులు ఆకలి తీర్చే తల్లి కాబట్టి పార్వతీదేవిని శాఖాంబర రూపంలో కొలుస్తారు శాకంబరి అలంకారంతో దర్శనమిచ్చి అలంకరించిన కూరగాయలతో ప్రసాదం వండి వచ్చిన భక్తులకు పొందుతారు శాఖాంబరిని శతాక్షి అని కూడా పిలుస్తారు ఇది పోషణకు దేవత ఆమె మహాదేవ రూపంగాపరిగణించబడుతుంది మరియు ఎందుకు మతంలో దుర్గాదేవిగా దర్శనం ఇస్తారని తెలిపారు. అమ్మవారి ఆలయంలో కుంకుమ పూజలు నిర్వహించారు.

## కాంగ్రెస్ పార్టీ నూతన జిల్లా కార్యాలయం ప్రారంభించిన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షులు లకావత్ ధన్వంతి లక్ష్మీ నారాయణ





**జనగామ(అక్షర రేఖ)జూలై:17** జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయాన్ని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు లాకావత్ ధన్వంతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట టెంపుల్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ నాయక్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్, జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నూకల బాలరెడ్డి, జనగం జిల్లా కాంగ్రెస్ సెక్రెటరీ జొన్నగాని కిష్టయ్య, జనగాం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఈసీ మెంబెర్ లింగాల రాజేందర్ రెడ్డి, సేవాదళ్ లింగాల వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వ్యక్తి చేతిలో వృద్ధుడి దారుణ హత్య..



**రెబ్బెన, (అక్షర రేఖ):** రెబ్బెన మండల కేంద్రంలోని ఆసిఫాబాద్ రోడ్డు రైల్వే స్టేషన్ సమీపంలో శుక్రవారం ఉదయం పర్స నంబల కు చెందిన మసాడే సోమయ్య (65) అనే వృద్ధుడు హత్యకు గురయ్యాడు. మృతుడి భార్య కరుణా బాయ్ అందించిన ఫిర్యాదు ఆధారంగా వివరాలు ఇలా ఉన్నాయి. మృతుడికి భార్య లక్ష్మి సుజాత అనే ఇద్దరు కూతుర్ల తో పాటు ఒక కుమారుడు ఉన్నాడు. పెద్ద కూతురు అయిన లక్ష్మి గత కొంతకాలంగా హైదరాబాదులో కూలీ పనులు చేసుకుంటూ అక్కడ జీవిస్తోంది. గురువారం నంబాలలో ఉంటున్న చిన్న కూతురు సుజాత ఇంటికి లక్ష్మి రావడంతో తనని చూసేందుకు పర్స నంబాల నుండి సోమయ్య తో పాటు ఆయన భార్య నంబాల కి వెళ్ళారు... ఆ రోజంతా అందరూ కలిసి చిన్న కూతురు ఇంట్లో ఉండే శుక్రవారం ఉదయం పెద్ద కూతురు లక్ష్మి తిరిగి హైదరాబాద్ వెళుతుండడంతో ఆమెను రైలు ఎక్కించేందుకు సోమయ్య, అతని భార్య, చిన్న కూతురైన సుజాతలు ఆసిఫాబాద్ రోడ్డు రైల్వే స్టేషన్ కు చేరుకున్నారు. అయితే సోమయ్య అతని భార్య, ఇద్దరు కూతుళ్లు స్టేషన్ లో ఉండగా చాయ్ తాగి వస్తానని వారికి చెప్పి రెబ్బెన బస్టాండ్ వైపు వెళ్ళాడు. చాయ్ తాగి తిరిగి వస్తున్న క్రమంలో గుర్తుతెలియని వ్యక్తి గొడ్డలితో మెడపై బలంగా మోదడం తో తల మొండెం వేరు అయి సోమయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. అనంతరం నిందితుడు అక్కడి నుండి పరారయ్యాడు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి నిందితుడి కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టడమైనది.. సంఘటన స్థలాన్ని ఆసిఫాబాద్ డీఎస్పీ అశోక్ , రెబ్బెన సర్కిల్ ఇన్స్పెక్టర్ సంజయ్ , రెబ్బెన సబ్ ఇన్స్పెక్టర్ వెంకట కృష్ణ గ పరిశీలించి హత్య జరిగిన తీరును ప్రత్యక్ష సాక్షుల ద్వారా తెలుసుకున్నారు. నిందితుడి ఆచూకీ కనుక్కునేందుకు రైల్వే స్టేషన్ , ఇతర ప్రాంతాల్లో ఉన్న సిసి టీవీ ఫుటేజ్ లను పరిశీలించారు. క్లూస్ టీం, డాగ్స్ స్కాడ్ సిబ్బంది సంఘటన స్థలంలో వివరాలు సేకరించారు. పోస్టుమార్టం నిమిత్తం మృత దేహాన్ని ఆసిఫాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# ధరణి లావాదేవీలపై విచారణకు సిట్

-మొదటిపేజీ తరువాయి

మంత్రి పొంగులేటి తెలిపారు. 2020 అక్టోబర్ 29 నుంచి ధరణి పోర్టల్ అమల్లోకి వచ్చిందన్నారు. అప్పటి నుంచి రాష్ట్రంలో జరిగిన భూముల రిజిస్ట్రేషన్లు, రికార్డుల మార్పులు, వ్యవసాయ భూములు, అసైన్డ్ భూములు, ప్రభుత్వ భూముల బదలాయింపులు సహా జరిగిన అన్ని అనుమానాస్పద లావాదేవీలను లోతుగా పరిశీలించాలని మంత్రివర్గం నిర్ణయించిందని వివరించారు.

ఇప్పటికే చేపట్టిన ఫోరెన్సిక్ ఆడిట్‌లో దాదాపు 10 వేలకుపైగా అనుమానాస్పద లావాదేవీలున్నట్లు ప్రభుత్వం గుర్తించిందని వివరించారు. అందుకే భూముల లావాదేవీలకు సంబంధించిన డిజిటల్ రికార్డులు, లాగిన్ వివరాలు, రికార్డుల్లో చేసిన మార్పులు, అధికారుల అనుమతులు, భూముల వర్గీకరణ మార్పులు, లబ్ధిదారుల వివరాలను సమగ్రంగా పరిశీలించాలని మంత్రివర్గం నిర్ణయించిందన్నారు. ధరణిలో పోర్టల్ తర్వాత కొన్ని మాడ్యుల్స్ మార్చి రైతులకు ఉపయోగంగా ఉండేలా తమ ప్రభుత్వం భూభారతి అమల్లోకి తెచ్చిందని పొంగులేటి తెలిపారు. ఇప్పటికీ ఆనాడు సాఫ్ట్ వేర్ రూపకల్పన చేసిన పోర్టల్ లో ఉన్న లోపాలతో అవకతవకలు వెలుగులోకి వస్తున్నాయని చెప్పారు. అందుకే ధరణి వ్యవహారంలో బాధ్యులు ఎంతటి వారైనా ఉపేక్షించకుండా కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. సిట్ వేసి బాధ్యులను గుర్తించాలని నిర్ణయించిందని వివరించారు.



### వర్షాభావ పరిస్థితులపై కేంద్రానికి లేఖరాయాలని నిర్ణయం

రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు, ఎల్?నినో ప్రభావంపై కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించిందని మంత్రి పొంగులేటి తెలిపారు. పంటల సాగు వ్యవసాయ అనుబంధ రంగాలపై ప్రభావం, తాగునీరు సాగునీటి ఇబ్బందులు, ఉపాధి కూలీల పరిస్థితులను సమగ్రంగా వివరిస్తూ కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయనున్నట్లు వెల్లడించారు. క్షేత్ర స్థాయిలో పరిస్థితులను అంచనా వేసేందుకు ప్రత్యేక బృందాన్ని రాష్ట్రానికి పంపించాలని, ఎల్‌నినో కంటింజెన్సీ ప్రణాళికల అమలుకు అవసరమైన ఆర్థిక సహాయం అందించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేసిందని చెప్పారు.

### తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు

ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో దాదాపు 40 శాతం వర్షపాతం లోటు ఉందని మంత్రి పొంగులేటి అన్నారు. తాగునీరు, సాగునీరు, వ్యవసాయం, విద్యుత్ సరఫరాపై వెంటనే ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశించారన్నారు. రానున్న రోజుల్లో పరిస్థితులు మరింత ఇబ్బందికరంగా మారే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరికలు ఉన్నందున, అన్ని శాఖలు ముందస్తు చర్యలకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారని చెప్పారు. రాష్ట్రంలో ఎక్కడా తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని, తగిన చర్యలు తీసుకోవాలని, ప్రజలు చేసే ఫిర్యాదులకు వెంటనే స్పందించాలని మంత్రివర్గం నిర్ణయించిందని తెలిపారు. ఎక్కువ నీరు అవసరమయ్యే పంటల సాగును రైతులు నివారించి, తక్కువ నీటితో సాగయ్యే ఆరుతడి పంటలను సాగు చేయాలని రైతులకు కేబినేట్ విజ్ఞప్తి చేసింది.

### ఎల్‌నినో ప్రభావంపై అవగాహన సదస్సులు

ఎల్‌నినో ప్రభావంపై రాష్ట్రవ్యాప్తంగా అవగాహన సదస్సులు, సమావేశాలు నిర్వహించాలని మంత్రివర్గం నిర్ణయించింది. ప్రస్తుతం నెలకొన్న వర్షాభావ పరిస్థితులు, అందుబాటులో ఉన్న నీటి వనరులు, రైతులు పాటించాల్సిన జాగ్రత్తలను ప్రజలకు విస్తృతంగా తెలియజేయాలని సూచించింది. రాష్ట్ర ప్రణాళిక మండలి వైస్ ఛైర్మన్ చిన్నారెడ్డి సారథ్యంలో వ్యవసాయ నిపుణులు, శాస్త్రవేత్తలతో వ్యవసాయ రంగంపై ఎల్నినో ప్రభావంపై ప్రత్యేక నివేదిక రూపొందించాలని మంత్రివర్గం సూచించింది.

అన్ని జిల్లాల్లో క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులు, వెంటనే చేపట్టాల్సిన చర్యలను తెలుసుకునేందుకు అత్యవసర సమీక్ష సమావేశాలు నిర్వహించాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఈ నెల 20వ తేదీ సోమవారం ఉమ్మడి జిల్లాల వారీగా జిల్లా మంత్రుల ఆధ్వర్యంలో అక్కడి ప్రజా ప్రతినిధులు, అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించింది. ప్రతి జిల్లా ఇన్ ఛార్జీ మంత్రితో పాటు ఒక్కో సీనియర్ ఐఏఎస్ అధికారికి ఈ బాధ్యతలు అప్పగించాలని నిర్ణయించారు. ఈ ప్రకృతి గండం నుంచి గట్టెక్కేందుకు అన్ని శాఖలు సన్నద్ధంగా ఉండాలని, ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తూ, సమన్వయంతో పనిచేసి వర్షాభావ సంక్షోభాన్ని అధిగమించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది.

### మరిన్ని కీలక నిర్ణయాలు ఇవే :

టెండర్ల ప్రక్రియ కోసం ప్రత్యేక చట్టం చేయాలని కేబినెట్ నిర్ణయం

అన్ని శాఖల్లో టెండర్ల ప్రక్రియ ఒకే తీరుగా ఉండేలా చట్టం తేవాలని నిర్ణయం

పంచాయతీల సొంత ఆదాయాన్ని గ్రామ పంచాయతీ ఖాతాలోనే జమ చేయాలని కేబినెట్ నిర్ణయం

మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో ట్రాన్స్ జెండర్లను కో-ఆప్షన్ సభ్యులుగా నియమించాలని నిర్ణయం

ఇందుకోసం మున్సిపాలిటీస్ చట్టం--2019ను సవరించే ప్రతిపాదనకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది

శంషాబాద్ సమీపంలో రైల్ హబ్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. హైదరాబాద్--పుణె--ముంబైకి ఒక రూట్, హైదరాబాద్--బెంగుళూరు మరో రూట్, హైదరాబాద్--అమరావతి--తిరుపతి--చెన్నై మరో రూట్ బుల్లెట్ రైళ్లకు కేంద్రం ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

ముక్తేశ్వర్ ఎత్తిపోతల పథకం (చిన్న కాళేశ్వరం) పూర్తి చేసేందుకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. గోదావరి నదిపై కన్నెపల్లి నుంచి 4.50 టీఎంసీల నీటిని ఎత్తిపోసి మంథని నియోజకవర్గంలో 45 వేల ఎకరాలకు సాగునీటిని అందించేందుకు ఈ పథకం పూర్తి చేయాలని మంత్రివర్గం నిర్ణయిచింది. ఇప్పటికే పూర్తయిన పనులను అంచనా వేసుకొని, ప్రాజెక్టు పూర్తి చేసేందుకు చేపట్టాల్సిన పనులకు ఆమోదం తెలిపింది.

# తెలంగాణ ఉద్యోగుల ఆరోగ్య పథకం ప్రారంభం

-మొదటిపేజీ తరువాయి

ఉద్యోగులు, పెన్షనర్లు, వారి డిపెండెంట్లకు నేటి నుంచి 1816 వైద్య, శస్త్రచికిత్సలకు నగదు రహిత సేవలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. ఓపీ సేవల కోసం ప్రస్తుతం 12 వెల్‌నెస్ సెంటర్లు ఉండగా త్వరలో మరో 24 ప్రారంభించనున్నట్లు వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడించారు.

### ప్రభుత్వ ఉద్యోగులకు భరోసా నిచ్చే పథకం

ఉద్యోగుల నూతన ఆరోగ్య పథకం సరికొత్త అధ్యాయానికి శ్రీకారమని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులకు భరోసా కలిగిస్తూ, ఎలాంటి భయాందోళనలు లేని ఆరోగ్య భద్రత వ్యవస్థను అందించాలనే సదుద్దేశంతో ప్రజా ప్రభుత్వం కొత్త ఈహెచ్‌ఎస్ ను రూపొందించిందని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు అనారోగ్యానికి గురైతే వైద్య ఖర్చుల కోసం అప్పులపాలై, వాటిని తీర్చలేక సతమతమవుతున్న దుస్థితిని మార్చి సంపూర్ణ నగదు రహిత వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టితో పనిచేస్తోందని భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్రంలో కోటీ 6లక్షల కుటుంబాలకు రాజీవ్ ఆరోగ్యశ్రీ సేవలు అందుతున్నాయన్నాని వివరించారు.




ప్రజాప్రభుత్వం వచ్చిన తర్వాత రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని 5లక్షల రూపాయల నుంచి రూ.10లక్షలకు పెంచినట్లు భట్టి విక్రమార్క వివరించారు. తెలంగాణ ఉద్యమంలో సకల జనుల సమ్మె వంటి కార్యక్రమాల ద్వారా ప్రతీ ప్రభుత్వ ఉద్యోగి పాల్గొన్నారన్నారు. గత ప్రభుత్వం ఉద్యోగులకు సంబంధించిన సుమారు రూ.10వేల కోట్ల బిల్లులు పెండింగులో పెట్టిందన్న భట్టి విక్రమార్క, తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతీ నెలా నిధులు విడుదల చేస్తూ పెండింగ్ బిల్లులు క్లియర్ చేస్తున్నామన్నారు. ఉద్యోగుల మెడికల్ బిల్లులను మానవీయ కోణంలో చూస్తూ ఎప్పటికప్పుడు క్లియర్ చేస్తున్నట్లు వివరించారు.

### 886 ఆస్పత్రుల్లో నగదురహిత చికిత్స

ఉద్యోగులు, పెన్షనర్ల అభిప్రాయాల మేరకు సమర్థవంతమైన, పారదర్శకమైన న్యూ ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్ రూపొందించినట్లు వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. గతంలో ఈహెచ్‌ఎస్ ప్యాకేజీ రేట్లు తక్కువగా ఉన్నందున సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులు భాగస్వామ్యం కాలేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 4 లక్షల 38 వేల 594 ప్రభుత్వ ఉద్యోగులు, 361955 పెన్షనర్లు సుమారు 9.88లక్షల కుటుంబ సభ్యులు ఉన్నారని మంత్రి వివరించారు. ఉద్యోగులు, పెన్షనర్ల కంట్రిబ్యూషన్‌కు సమానంగా ప్రభుత్వం చెల్లిస్తుందని, ప్రతీ పైసాను ఈహెచ్‌ఎస్ అమలు కోసమే వినియోగిస్తామని మంత్రి దామోదర రాజనర్సింహ స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 886 ప్రైవేట్ హాస్పిటల్స్‌తో పాటు 114 ప్రభుత్వ ఆస్పత్రుల్లో 1,816 వైద్య, శస్త్రచికిత్సలకు నగదు రహిత వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.

"ఉద్యోగుల నూతన ఆరోగ్య పథకం ప్రారంభించడం రాష్ట్ర ప్రభుత్వానికి, లక్షలాది మంది ఉద్యోగులు, కుటుంబసభ్యులు, పెన్షనర్లకు సంతోషకరమైన శుభవార్త. భవిష్యత్?లో ఎటువంటి టెన్షన్? లేకుండా, ఎలాంటి అనారోగ్య పరిస్థితి ఏర్పడినా వైద్యానికి అయ్యే ఖర్చు మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే చెల్లిస్తుంది. అందువల్ల ఆందోళన చెందాల్సిన అవసరం లేదనే నమ్మకం, ధైర్యం ఉద్యోగికి, వారి కుటుంబ సభ్యులకు ఈ పథకం ద్వారా ఏర్పడుతుందని చెప్పడానికి సంతోషిస్తున్నాం"-భట్టి విక్రమార్క, ఉపముఖ్యమంత్రి

### అత్యాధునిక వైద్య సేవలు పొందే అవకాశం

అపోలో, యశోద, కిమ్స్, మెడికవర్, కామినేని, కాంటినెంటల్, కేర్, స్టార్, బసవతారకం వంటి ప్రముఖ కార్పొరేట్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటళ్లలోనూ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులు అత్యాధునిక వైద్య సేవలు పొందే అవకాశం కల్పించామని చెప్పారు. ఉద్యోగులు, పెన్షనర్లు తమ డిజిటల్ హెల్త్ కార్డులను వెబ్ పోర్టల్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం కల్పించామని తెలిపారు. ప్రీ-ఆథరైజేషన్ నుంచి క్లెయిమ్ సెటిల్‌మెంట్ వరకు మొత్తం ప్రక్రియను పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహించనున్నట్లు చెప్పారు. ఓపీ సేవల కోసం ప్రస్తుతం రాష్ట్రంలో 12 వెల్‌నెస్ సెంటర్లు ఉండగా.. త్వరలో మరో 24 వెల్‌నెస్ సెంటర్లను ఏర్పాటు చేస్తామని మంత్రి ప్రకటించారు. నూతన ఈహెచ్‌ఎస్ ప్రారంభంపై ఉద్యోగ సంఘాల ప్రతినిధులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీఎస్ సంజయ్ జాజు, ఉన్నతాధికారులు బీఎండీ ఎక్కా, క్రిస్టినా, యోగిత రాణా, సందీప్ కుమార్ సుల్తానియా, ఈహెచ్‌సీటీ సభ్యులు, పాల్గొన్నారు.

## ఉప్పల్ భగాయత్ ఫేజ్-2లో ట్రాఫిక్ కష్టాలు
## తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న స్థానికులు

ఉప్పల్ భగాయత్ ఫేజ్-2 ట్రాఫిక్ కష్టాలతో సతమతమవుతోంది. ఓవైపు ఉప్పల్-నార్లపలి ఎలివేటెడ్ కారిడార్ పనులతో వాహనాలు మళ్లింపుతో రద్దీ పెరగ్గా మరోవైపు ప్రధాన రహదారిపై గణేశ్ విగ్రహాల విక్రయాల వల్ల మరిన్ని ట్రాఫిక్ సమస్యలు ఎదుర్కొంటోంది. ఫలితంగా ఆ ప్రాంత ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారు. పిల్లలు స్కూల్స్‌కు, పెద్దలు ఆఫీస్‌లకు వెళ్లేటప్పుడు చాలా ఇబ్బందులు పడుతున్నట్లు స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉప్పల్ భగాయత్ ఫేజ్-2 ప్రధాన రహదారి గుండా వేలాదిమంది వాహనదారులు ప్రయాణిస్తుంటారు. ఈ రోడ్డు నాగోల్, రామంతపూర్‌కు వెళ్లేందుకు షార్ట్ కట్ కూడా. ఇప్పటికే ఉప్పల్-నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ పనుల వల్ల చాలా వాహనాలను ఇటువైపు మళ్లించారు. ఫలితంగా ఈ రహదారిలో మరింతగా వాహనాల రద్దీ పెరిగిపోయింది. దీనికి తోడు ప్రధాన రహదారి వెంబడి భారీ వినాయక విగ్రహాలు విక్రయాలు జరగడం వల్ల భగాయత్ ఫేజ్-2కు మరిన్ని ట్రాఫిక్ కష్టాలు తెచ్చిపెట్టింది. ఏటా వినాయక చవితి సందర్భంగా ప్రధాన రహదారి వెంబడి గణేష్ విగ్రహాల తయారీ, విక్రయాలకు అధికారులు అనుమతులు ఇస్తున్నారు. విగ్రహాలను కొనుగోలు చేసేందుకు వచ్చే ప్రజలు వాటిని తరలించేందుకు భారీ వాహనాలు తీసుకొచ్చి ఎక్కడపడితే అక్కడే నిలుపుతారు. దీనితోపాటు రోడ్డును ఆక్రమించి చిరు వ్యాపారులు అమ్మకాలు జరుపుతున్నారు.

## తెలంగాణలో పొలిటికల్ తీన్‌మార్!

ఒకటి గమనించారా? నాటకీయమా, యాదృచ్ఛికమా, కాకతాళీయమా.. ఏదైతేనేం.. ఢిల్లీలో ఒక చిన్నసైజు అద్భుతమైతే జరిగింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇద్దరూ ఒకేసారి ఢిల్లీలోనే మకాం పెట్టారు. పైగా, ఇద్దరూ అభివృద్ధే తమ ఎజెండా అని ఒట్టేసి చెప్పుకున్నారు. రోడ్ల మంత్రి నితిన్ గడ్కరీని కలిసి రీజినల్ రింగురోడ్డుపై అప్‌డేట్ తీసుకుని, విమానాల మంత్రి రామ్మోహన్‌ని కలిసి వరంగల్, ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టులపై క్లారిటీ అడిగి, తెలంగాణలో పెండింగ్ ప్రాజెక్టులను పట్టాలెక్కించడానికి జల పంచాయతీలు చేశారు సీఎం రేవంత్. అదే టైమ్‌లో అదే ఢిల్లీలో ఉన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా తన రూటూ డెవలప్‌మెంటే అన్నారు. ఉక్కు మంత్రి కుమారస్వామిని కలిసి ఆదిలాబాద్ జజ×ని పునరుద్ధరించాలని కోరారు. తెరిపించేదాకా నిద్రపోనన్నారు. పని ముఖ్యం-ఆ తర్వాతే పాలిటిక్స్ అని రేవంత్ అండ్ కేటీఆర్ ఇద్దరూ గతంలో ప్రామిస్ చేసినవాళ్లే. కానీ, ఈ పని వెనుక ఆ పాలిటిక్స్ కూడా ఉన్నట్టేనా? ఢిల్లీ టూర్ల బ్యాక్‌డ్రాప్‌లో గల్లీ ప్రయోజనాలేమైనా ఉన్నాయా? అంటే.. అవుననే అంటోంది ఎనలిస్టుల వాయిస్. తెలంగాణలో సెమీఫైనల్స్ షురూ ఐనట్టేనట..! అవును, రెండేళ్లకు ముందే తెలంగాణ దంగల్‌కి దండోరా మోగింది. కాంగ్రెస్-బీఆర్ఎస్-బీజేపీ.. మూడూ పార్టీలూ పెర్ఫామెన్స్‌లు రీచెక్ చేసుకుంటూ, ఎవరికి వాళ్లు సిబిల్ స్కోర్లు సరిచూసుకుంటున్నారు. సొంత సర్వేలు చేయించుకుంటున్నారు. అందులో కొన్ని ఇంటర్నల్ సర్వేలు, కొన్ని ఎక్స్‌టర్నల్ సర్వేలు. తమకు అనుకూలమైన నంబర్లు వచ్చేదాకా సర్వేలు ఆపేదే...

## అక్టోబరు వరకు లోటు వర్షపాతమే

-మొదటిపేజీ తరువాయి

సంబంధించిన సీజనల్ వర్షపాతం కూడా సాధారణం కంటే తక్కువగా ఉంటుందని తెలిపింది. నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని పంటలను ఎంపిక చేసుకోవాలని, ఎక్కువ నీరు అవసరమయ్యే పంటల విస్తీర్ణాన్ని పెంచకూడదని స్పష్టం చేసింది. సాధ్యమైనంత వరకు తక్కువ కాలంలో పూర్తయ్యే, కరవును తట్టుకునే రకాలను ఎంచుకోవాలని సూచించింది. ఎల్‌నినో పరిస్థితులను ఎదుర్కొనేందుకు గురువారం విడుదల చేసిన అత్యవసర ప్రత్యామ్నాయ వ్యవసాయ ప్రణాళిక-2026లో ఈ వివరాలను వెల్లడించింది.

### 25 శాతం తక్కువ వర్షపాతం

తాజా సీజనల్ అంచనా ప్రకారం వానాకాలంలో రాష్ట్రంలో సాధారణం కంటే సుమారు 25 శాతం తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎల్‌నినో ప్రభావం వల్ల తెలంగాణలో నైరుతిలో వర్షపాతం బలహీన పడే అవకాశం ఉంది. జులైలో సాధారణం కంటే సుమారు 25 శాతం, ఆగస్టులో 15, సెప్టెంబరులో 42, అక్టోబరులో 55 శాతం లోటు వర్షపాతం నమోదవుతుంది.

### ప్రాజెక్టుల్లో

గోదావరి నదీ పరీవాహక ప్రాంతంలోని అన్ని ప్రధాన, మధ్యతరహా రిజర్వాయర్లలో ప్రస్తుతం 27.69 టీఎంసీలు, కృష్ణా నదీ పరీవాహక ప్రాంతంలోని అన్ని ప్రాజెక్టుల్లో కలిపి ప్రస్తుతం 14.81 టీఎంసీలు మాత్రమే వినియోగించడానికి నీటి నిల్వ అందుబాటులో ఉంది. ఇది ప్రధానంగా తాగునీటి అవసరాలను తీర్చడానికి మాత్రమే సరిపోవడం గమనార్హం. మిగిలిన రుతుపవన కాలంలో పెద్ద ఎత్తున నీటి ప్రవాహాలు రిజర్వాయర్లలోకి చేరకపోతే, అనేక రిజర్వాయర్ల నుంచి సాగునీటిని విడుదల చేసే అవకాశం కనుచూపు మేర కూడా కనిపించదు.

### ఏం పంటలు వేయాలంటే

గ్రామాల్లో చెరువులు నిండితేనే ఈ నెలాఖరు వరకు వరి స్వల్పకాలిక రకాలను సాగుచేయాలి. మొక్కజొన్న హైబ్రిడ్ రకాలను వాడితేనే మంచిది. కందులు, రాగులు, శనగలు, సజ్జలు, ఉలవలు, నువ్వులు, ఆముదాలు వేయాలి. ఈ నెల 20 వరకే పత్తి విత్తనాలు సాగు చేయాలి.

### పొదుపుగా నీటి వినియోగం

సాగునీటిని పంట పొలాల్లో అత్యంత పొదుపుగా వినియోగించాలి. వర్షపు నీటిని పొలంలోనే నిల్వచేసే తేమ సంరక్షణ పద్ధతులను అవలంబించాలి. క్షేత్ర స్థాయిలో వర్షపు నీటి సంరక్షణ చర్యలు కూడా చేపట్టాలి. బిందు, తుంపర సేద్యం వంటి సూక్ష్మ నీటిపారుదల పద్ధతులను వాడటం వల్ల నీటిని చాలా మేరకు ఆదా చేయవచ్చు.

రాష్ట్రంలో ప్రస్తుతం పత్తి రైతులు గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. మరో వారం రోజుల్లో వర్షాలు పడకపోతే మొలకెత్తిన పంటపై ఆశలు వదులుకోవాల్సిందేనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆలస్యంగానైనా వర్షాలు కురుస్తాయనే ఆశతో రైతులు ఈసారి లక్షల ఎకరాల్లో పత్తి విత్తనాలు వేశారు. మొత్తం పత్తి సాగు లక్ష్యం 47.31 లక్షల ఎకరాలకుగాను ఇప్పటి వరకు 40.92 లక్షల ఎకరాల్లో సాగు చేస్తున్నారు. నెల రోజుల పంటలో వచ్చిన మొక్కలకు ఎదిగే దశలో ప్రతీ 5 రోజులకోసారి నీటి తడి అవసరం చాలా కీలకం. కీలకమైన దశలో రెండు వారాలుగా చుక్క వాన నీరు అందలేదు. ఈ వారంలోనైనా వర్షాలు కురవకపోతే పత్తికి ప్రమాదమేనని నిపుణులైన శాస్త్రవేత్తలు చెబుతున్నారు. దీంతో రైతులు తమ పంటను చూసి తల్లడిల్లిపోతున్నారు.

## సరూర్‌నగర్‌లో యువ సంగ్రామ సదస్సుకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్




బీఆర్ఎస్ రేపు సరూర్‌నగర్‌లో నిర్వహించనున్న యువ సంగ్రామ సదస్సుకు హైకోర్టు షరతులతో కూడిన అనుమతి మంజూరు చేసింది. శాంతియుతంగా ఈ సదస్సు నిర్వహించుకోవాలని హైకోర్టు ఆదేశించింది. రహదారుల దిగ్బంధం, రెచ్చగొట్టే విధానం ఉండొద్దని హైకోర్టు స్పష్టం చేసింది. వివరాల్లోకి వెళితే,

### సభకు పోలీసుల నిరాకరణ

సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో రేపు బీఆర్ఎస్ సదస్సు నిర్వహించడానికి ఏర్పాట్లు చేసుకుంది. యువ సంగ్రామ సదస్సు పేరుతో దీన్ని నిర్వహిస్తున్నారు. ఈ సదస్సుకు పోలీసులు అనుమతి నిరాకరించారు. దీంతో బీఆర్ఎస్ నేతలు హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్?పై జస్టిస్ టి.మాధవీ దేవి విచారణ చేపట్టారు.

### వారు పాల్గొంటాని సమాచారంతోనే

నిరుద్యోగ జేఏసీగా పిలుస్తున్న కొంత మంది ఈ సదస్సులో పాల్గొంటున్నారని పోలీసులకు సమాచారం అందిందని, గతంలో వీళ్లపై పోలీసు కేసులు నమోదయ్యాయని హోంశాఖ జీపీ మహేశ్ రాజే తెలిపారు. నిరుద్యోగ జేఏసీకి బీఆర్ఎస్ ఆర్థిక సహకారం అందిస్తూ గత కొన్ని నెలలుగా ధర్నాలు, రాస్తారోకోలు చేయిస్తోందని మహేశ్ రాజే వాదించారు. సదస్సు పేరుతో జాతీయ రహదారి దిగ్బంధించే అవకాశం ఉందని శాంతిభద్రతల సమస్య తలెత్తొచ్చని చెప్పారు. ఇప్పటికే ఇంటిలిజెన్స్ అధికారులు కూడా నివేదిక ఇచ్చారని కోర్టుకు తెలిపారు.

### ప్రతి సభకు అడ్డంకులు


లేనిపోని సాకులు చూపిస్తూ ప్రతి సభకు పోలీసులు అనుమతి నిరాకరిస్తున్నారని బీఆర్ఎస్ తరఫు న్యాయవాది రాంచందర్ రావు వాదించారు. పోలీసులు అనుమతి ఇవ్వకపోవడంతో హైకోర్టును ఆశ్రయించి అనుమతి పొందాల్సి వస్తోందన్నారు.

### షరతులతో కూడిన అనుమతి

ఇరువైపులా వాదనలు విన్న హైకోర్టు పోలీసుల తీరుపై హోంశాఖ జీపీని ప్రశ్నించింది. 17 రోజుల క్రితం సదస్సు కోసం దరఖాస్తు చేసుకుంటే వెంటనే ఎందుకు నిర్ణయం తీసుకోలేదని జీపీని ప్రశ్నించింది. పోలీసు కేసులున్న వాళ్లు సదస్సులో పాల్గొనే అవకాశం ఉందనే విషయాన్ని దరఖాస్తుదారులకు చెప్పారా అని ప్రశ్నించింది. శాంతిభద్రతల సమస్య తలెత్తే ప్రమాదముందని బీఆర్ఎస్ వాళ్లకు సమాచారమిచ్చారా అని అడిగింది. బీఆర్ఎస్ నేతలు అన్ని ఏర్పాట్లు చేసుకున్న తర్వాత అనుమతి నిరాకరించడం సరైంది కాదని హైకోర్టు పేర్కొంది. సభకు షరతులతో కూడిన అనుమతి ఇస్తూ పిటీషన్?పై విచారణ ముగించింది. శాంతియుతంగా సదస్సు నిర్వహించుకోవాలని రెచ్చగొట్టే విధంగా ప్రసంగాలుండొద్దని వెల్లడించింది. విజయవాడ జాతీయ రహదారిని దిగ్బంధించొద్దని హైకోర్టు షరతులు విధించింది.

# వివాదంలో ఆర్ ఎస్ ప్రవీణ్

**అదిలాబాద్ :** కొద్దిరోజులుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద.. తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తున్నారు భారత రాష్ట్ర సమితి సీనియర్ నాయకుడు.. మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్. ముఖ్యంగా గురుకులాల విషయంలో ప్రవీణ్ తీవ్రస్థాయిలో స్పందిస్తున్నారు. వేలకోట్ల కుంభకోణం జరిగిందని.. ఇదంతా రేవంత్ రెడ్డి చేస్తున్న కుట్ర అని ప్రవీణ్ కుమార్ మండిపడుతున్నారు. రోజుల వ్యవధిలోనే అనేకసార్లు విలేకరుల సమావేశం నిర్వహించి.. ముఖ్యమంత్రిని తీవ్రస్థాయిలో విమర్శిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చేస్తున్న విమర్శలకు కాంగ్రెస్ పార్టీ నుంచి కాకుండా భారతీయ జనతా పార్టీ నుంచి కౌంటర్ వచ్చేసింది. భారతీయ జనతా పార్టీ నాయకుడు గువ్వల బాలరాజు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మీద తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గురుకులాల కార్యదర్శిగా ఉన్నప్పుడు.. గురుకులాల నిర్వహణ.. నిధుల ఖర్చు ఇటువంటి వాటిపై గువ్వల బాలరాజు కీలకమైన ఆధారాలు బయటపెట్టారు. 2013 నుంచి 2021 మధ్యకాలంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గురుకుల విద్యాలయాల కార్యదర్శిగా పనిచేసినప్పుడు భారీగా అక్రమాలు జరిగాయని.. దాదాపు పదివేల కోట్ల వరకు ప్రజాధనం పక్కదారి పట్టిందని గువ్వల బాలరాజు ఆరోపించారు. ఈ మేరకు తాను ముఖ్యమంత్రికి ఒక లెటర్




రాశారు. టెండర్ ప్రక్రియలు మొత్తం పక్కన పెట్టి.. నిధులను సంతానికి మళ్ళించుకున్నారని బాలరాజు ఆరోపించారు. దీనిపై సమగ్రమైన విచారణ సాగించాలని ఆయన డిమాండ్ చేశారు. కేవలం ప్రవీణ్ కుమార్ ను మాత్రమే కాకుండా.. నాటి ముఖ్యమంత్రి చంద్రశేఖర రావును కూడా బాలరాజు న్యాయపరంగా లక్ష్యంగా చేసుకున్నారు. నాడు జరిగిన అక్రమాలకు కేసీఆర్ మద్దతు ఉందని.. ఆయన సపోర్టుతోనే ఇవన్నీ జరిగాయని బాలరాజు ఆరోపించారు. ఐపీఎస్ కేడర్ స్థాయి అధికారులు నిర్వహించాల్సిన గురుకుల సెక్రటరీ విధులను ఐపీఎస్ అధికారి ప్రవీణ్ కుమార్ కు ఏకంగా 10 సంవత్సరాల పాటు అప్పగించడం వెనక ఉన్న నిజాలు ఏంటో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. అక్రమంగా ప్రవీణ్ సంపాదించిన ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. మరోవైపు బాలరాజు ముఖ్యమంత్రికి రాసిన లేఖ.. చేసిన విమర్శలపై ప్రవీణ్ కుమార్ కూడా ఆదే స్థాయిలో స్పందించారు. ఇదంతా అబద్ధమని అన్నారు. కేవలం ఎనిమిది వందల కోట్ల వార్షిక బడ్జెట్ ఉన్న గురుకులాలలో వేల కోట్ల అవినీతి ఎలా జరుగుతుందని ప్రవీణ్ ప్రశ్నించారు.. బడ్జెట్ పరిమితులను దృష్టిలో పెట్టుకొని ఆరోపణలు చేయాలని బాలరాజుకు చూపించారు. బాలరాజు చేసిన ఆరోపణల వెనుక రాజకీయ కుట్ర కోణం ఉందని ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. రేవంత్ రెడ్డి.. బండి సంజయ్.. బాలరాజు తను లక్ష్యంగా చేస్తున్నారని.. ఇబ్బంది పెడుతున్నారని మండిపడ్డారు. ఇటువంటి వాటికి తాను భయపడనని ఆయన స్పష్టం చేశారు .

### పురుషులను గౌరవించడం మన సంప్రదాయం'..

# ఫ్రీ బస్ వేళ ఆర్టీసీ బస్సులో ఇంట్రెస్టింగ్ బోర్డు

**నల్గొండ :** ఆర్టీసీ బస్సులో 'పురుషులను గౌరవించడం మన సంప్రదాయం' అని రాసి ఉన్నట్లు కనిపించే ఫొటో ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ఈ ఫోటో సూర్యాపేట రూట్ బస్సులో తీసిందిగా ప్రచారం జరుగుతుం డగా.. దీనిపై నెటిజన్లు సరదాగా వ్యాఖ్యలు చేస్తున్నారు. అయితే ఈ బోర్డు నిజమైనదా లేదా ఏఐ, డిజిటల్ ఎడిటింగ్‌తో రూపొందించారా అనే విషయంపై స్పష్టత లేదు. తెలంగాణ ఆర్టీసీ కూడా ఇప్పటివరకు దీనిపై అధికారికంగా స్పందించలేదు. తెలంగాణలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమల్లోకి వచ్చిన తర్వాత ఆర్టీసీ బస్సులు, ప్రయాణాలకు సంబంధించిన పోస్టులు, మహిళల కొట్లాటలు సోషల్ మీడియాలో తరచూ వైరల్ అవుతున్నాయి. ఈ క్రమంలో తాజాగా ఓ ఆర్టీసీ బస్సులో కనిపించిన బోర్డు నెట్టింట పెద్ద చర్చకు దారితీసింది. సాధారణంగా బస్సుల్లో కనిపించే 'స్త్రీలను గౌరవించడం మన సంప్రదాయం' అనే సందేశానికి బదులుగా ' పురుషులను గౌరవించడం మన సంప్రదాయం ' అని రాసి ఉన్నట్లు కనిపించే ఫొటో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఈ ఫోటో సూర్యాపేట రూట్‌లో నడిచే ఆర్టీసీ బస్సులో తీసింది అని పలువురు నెటిజన్లు సోషల్ మీడియా వేదికగా చెబుతున్నారు. దీంతో నెటిజన్లు తమదైన శైలిలో స్పందిస్తున్నారు. "ఇన్నాళ్లకు మాకు కూడా గౌరవం దక్కింది", "ఇకపై బస్సులో సీటు దొరికే అవకాశముంది" అంటూ కొందరు పురుషులు సరదాగా ఫన్నీ కామెంట్లు చేస్తున్నారు. మరికొందరు ఈ బోర్డు నిజంగా ఆర్టీసీ ఏర్పాటు చేసిందా లేక ఎవరైనా సరదాగా మార్చారా అంటూ



సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ ఫొటో నిజమైందా కాదా అనేది మాత్రం స్పష్టత లేదు. కొందరు నెటిజన్ల అభిప్రాయం ప్రకారం.. అసలు బోర్డుపై ఉన్న స్త్రీలను అనే పదాన్ని డిజిటల్ ఎడిటింగ్ లేదా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సాయంతో 'పురుషులను'గా మార్చి సోషల్ మీడియాలో వైరల్ చేశారని పేర్కొంటున్నారు. ఇప్పటివరకు ఈ బోర్డు నిజమైందా లేక ఎడిట్ చేసిందా అనే దానిపై తెలంగాణ ఆర్టీసీ అధికారుల నుంచి ఎలాంటి ప్రకటన వెలువడలేదు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమల్లో ఉన్న నేపథ్యంలో బస్సుల్లో సీట్ల కొరత, ప్రయాణ అనుభవాలపై ఇప్పటికే సోషల్ మీడియాలో అనేక మీమ్స్, ట్రోల్స్, పోస్టులు వైరల్ అవుతున్నాయి. ఇప్పుడు ఈ బోర్డు కూడా వైరల్ కావడంతో.. మరోసారి చర్చనీయాంశంగా మారింది. అయితే సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ప్రతి ఫొటోను నిజమని నమ్మే ముందు అధికారిక సమాచారం కోసం వేచి చూడాలని నిపుణులు సూచిస్తున్నారు.

# సాఫ్ట్ వేర్ నుంచి సాగువైపు

**నిజామాబాద్ :** నేటి తరం యువత చదువు పూర్తి కాగానే సాఫ్ట్‌వేర్ ఉద్యోగం సంపాదించాలనో.. లక్షలు ఖర్చు చేసి ఉన్నత చదువుల కోసం అమెరికా, లండన్ వంటి విదేశాలకు వెళ్లాలనో కలలు కంటుంది. కానీ.. తెలంగాణకు చెందిన ఒక సాధారణ రైతు బిడ్డ మాత్రం ఆ గ్లామరస్ ఐటీ ప్రపంచాన్ని, విదేశీ అవకాశాలను కాలదన్ని తాను పుట్టిన మట్టిలోనే వ్యాపార సామ్రాజ్యాన్ని నిర్మించింది. నిజామాబాద్ జిల్లా చింతలూరు గ్రామానికి చెందిన సంజనా రెడ్డి సరికొత్త అగ్రి ఎంట్రపెన్యూర్‌గా మారి నేడు దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకుంటోంది. ఆమె సక్సెస్ జర్నీ ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారడమే కాకుండా.. లక్షలాది మంది నెటిజన్ల ప్రశంసలు అందుకుంటోంది. సంజనా రెడ్డి ఇంజనీరింగ్ పూర్తి చేసిన తర్వాత మంచి ఐటీ కంపెనీలో ఉద్యోగం సంపాదించింది. కానీ ఆ ఉద్యోగంలో చేరలేదు. ఆ తర్వాత విదేశాలకు వెళ్లాలనే లక్ష్యంతో ఎఐఋూ, ఉఖీఇ పరీక్షలు రాసి, మంచి స్కోర్‌తో అమెరికాలోని ప్రతిష్టాత్మక యూనివర్సిటీ ఆఫ్ సెంట్రల్ మిస్సోరీలో అడ్మిషన్ కూడా సాధించింది. అంతా సిద్ధమై అమెరికాకు పయనమయ్యే సమయంలో ఆమె తనను తాను ఓ ప్రశ్న వేసుకుంది. 'ఉన్నత చదువుల కోసం నా సొంత ఊరిని, దేశాన్ని విడిచి విదేశాలకు ఎందుకు వెళ్లాలి ? నేను చదువుకున్న చదువును, టెక్నాలజీని



ఇక్కడే నా కళ్ల ముందే ఉన్న సమస్యలను పరిష్కరించడానికి ఎందుకు ఉపయోగించకూడదు ?' అని ఆలోచించింది.
తాను ఒక రైతు బిడ్డ కావడంతో చిన్నతనం నుండి రైతులు పడే కష్టాలను, నష్టాలను సంజన కళ్లారా చూసింది. నెలల తరబడి ఎండనక, వాననక కష్టపడి పంట పండిస్తున్నప్పటికీ దళారీల వల్ల, మార్కెట్ ఒడిదుడుకుల వల్ల రైతులకు కనీస మద్దతు ధర కూడా లభించడం లేదని గ్రహించింది. ఈ సమస్యకు టెక్నాలజీ, వ్యాపార ఆలోచనలతో చెక్ పెట్టాలని నిర్ణయించుకుంది. ఈ క్రమంలోనే తను రోజూ పొలంలో చేసే పనులను, వ్యవసాయ జీవన విధానాన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం ప్రారంభించింది. అలా ఆమె పోస్ట్ చేసిన పసుపు సాగు గురించిన ఒక వీడియో సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయ్యింది. ఆ వీడియో తెచ్చిన క్రేజ్‌తో ప్రజలు నేరుగా తమ పొలం నుంచే స్వచ్ఛమైన పసుపును కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపించారు. ఈ ఊహించని అవకాశాన్ని వ్యాపారంగా మార్చుకుంటూ ఆమె 'ఇందూరు ఫార్మ్స్' అనే ఈ-కామర్స్ స్టార్టప్‌ను ప్రారంభించింది. రైతుల నుంచి పంటను నేరుగా ఎటువంటి దళారీల ప్రమేయం లేకుండా మంచి ధరకు కొనుగోలు చేసి డిజిటల్ ప్లాట్‌ఫామ్స్ ద్వారా నేరుగా వినియోగదారులకు డెలివరీ చేయడం ప్రారంభించింది. నేడు ఈమె వ్యాపారం కేవలం తెలంగాణకే పరిమితం కాకుండా.. ఆంధ్రప్రదేశ్, బెంగళూరు, చెన్నై వంటి దేశంలోని ప్రధాన మెట్రో నగరాలకు విస్తరించింది. సంజన విజయగాథపై సోషల్ మీడియాలో నెటిజన్లు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ఆమె ఎక్కడ పుట్టిందో.. ఆ మూలాల నుంచే ఎదగాలని నిర్ణయించుకోవడం అత్యంత స్ఫూర్తిదాయకమని అంటున్నారు. నిజమైన మార్పు ఎప్పుడూ మూలాల నుంచే మొదలవుతుందని.. గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చి ఇంత పెద్ద వ్యాపారాన్ని నిర్మించడం అద్భుతమని, తాను జీవితాంతం చూసిన సమస్యకు టెక్నాలజీతో పరిష్కారం కనుగొన్న సంజన నిజమైన ఎంట్రప్రెన్యూర్ అని నెటిజన్లు కొనియాడుతున్నారు. రైతు కూతురిగా మొదలైన ఆమె ప్రయాణం.. నేడు వందలాది మంది రైతులకు దిక్సూచిగా మారిందని ప్రశంసిస్తున్నారు. నిజంగా సంజనా ప్రయాణం నేటి తరం యువతకు స్ఫూర్తిదాయకం.

## డీ లిమిటేషన్ బిల్లుకు కాంగ్రెస్ సపోర్టా....

**హైదరాబాద్ :** తెలంగాణా ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి మరో రెండు టెర్మ్‌లు తనదే అధికారం అని ప్రతీ సభలో చెబుతూ ఉంటారు. రాసి పెట్టుకోండి అని ఆయన అంటున్నారు. ఇక తాజాగా ఆయన ఖమ్మం సభలో అయితే మీడియాకు నంబర్ చెప్పి మరీ మాకు 2029 లో వచ్చే సీట్లు ఇవ్వే లెక్క కరెక్ట్ అని పక్కాగా చెప్పారు. మాకు 117 సీట్లు వస్తాయని ఆయన అన్నారు. తెలంగాణాలో సీట్లు 182 దాకా పెరుగుతాయని అందులో 117 ఒక్క కాంగ్రెస్ కే సొంతంగా వస్తాయని ఆయన స్పష్టం చేశారు. : ఇదిలా ఉంటే రేవంత్ రెడ్డిని ఎవరు తక్కువగా అంచనా వేసినా పప్పులో కాలేసినట్లే అని అంటున్నారు. అలాగే 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ అధినేతలు లైట్ తీసుకున్నారు. దానికి గానూ ఏకంగా భారీ మూల్యం చెల్లించి గద్దె దిగాల్సి వచ్చింది. మరి ఇపుడు చూస్తే రేవంత్ రెడ్డి అధికారంలో ఉన్నారు. ప్రభుత్వం నడుపుతున్నారు. పైగా కాంగ్రెస్ అధినాయకత్వం వద్ద ఆయనకు మంచి పేరు ఉంది. రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ ఆయనకే ఓటు వేస్తున్నారు. దాంతో మరో రెండు సార్లు కాంగ్రెస్ ని అధికారంలోకి తీసుకుని వస్తామని రేవంత్ తన వద్ద ఉన్న అంచనాలతోనే చెబుతున్నారు: తెలంగాణాలో ప్రస్తుతం 119 సీట్లు ఉన్నాయి. అవి ఏకంగా 182 దాకా అవుతాయని రేవంత్ రెడ్డి లెక్క కడుతున్నారు. ఇలా సీట్లు మరో డెబ్బై దాకా పెరిగితే అది కాంగ్రెస్ ప్రభుత్వానికే అనుకూలిస్తుంది అని ఆయన భావిస్తున్నారు. ఎపుడూ అధికారంలో ఉండే పార్టీకే ఈ సీట్ల పెరుగుదల అడ్వాంటేజ్ గా ఉంటుంది అని అంటున్నారు. 2009 లో అసెంబ్లీ సీట్ల పునర్ విభజన వైఎస్సార్ కి బాగా కలిసి వచ్చింది. ఇపుడు కూడా రేవంత్ రెడ్డి అదే జరుగుతుందని భావిస్తున్నారు అంటున్నారు. ఇక రాజకీయంగా చూస్తే వ్యతిరేక ఓట్లు భారీగా వచ్చే ఎన్నికల్లో చీలిపోతాయని కూడా రేవంత్ రెడ్డి అంచనా కడుతున్నారు. విపక్షంలో బీజేపీ బీఆర్ఎస్ రెండూ పోటా పోటీగా ఉన్నాయి. ఈ రెండూ కలిసేది లేదు అని అంటున్నారు. కలుస్తాయని అందుకే పెద్ద ఎత్తున రేవంత్ రెడ్డి ప్రచారం చేస్తున్నారు. ఇదంతా వ్యూహాత్మకం అని అంటున్నారు. ఈ రెండు పార్టీ కలిసినా అప్పటికి అది బూమరాంగ్ అవుతుందని విడిగా పోటీ చేస్తే కనుక కచ్చితంగా యాంటీ ఇంకెంబెన్సీని పంచుకుంటాయని దాంతో మరోసారి గెలుపు బాట కాంగ్రెస్ దే అని రేవంత్ రెడ్డి పూర్తి ధీమాతో ఉన్నారు అని అంటున్నారు.

## అటవీ అధికారులపై దాడి కేసు..

## మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ సహా 8 మందికి జైలు శిక్ష

**అదిలాబాద్ :** కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని సార్సాలలో అటవీ శాఖ అధికారులపై జరిగిన దాడి కేసులో అటవీ అధికారుల పోరాటం ఫలించింది. విధి నిర్వహణలో ఉన్న అటవీ సిబ్బందిపై కర్రలతో దాడి చేసి, రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కేసులో ఎట్టకేలకు ఆదిలాబాద్ కోర్టులో తుది తీర్పు వెలువడింది. ఆనాటి ఈఖీూ చోళే అనితపై కొందరు వ్యక్తులు అమానుషంగా దాడి చేసిన ఘటనకు సంబంధించి కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. సుదీర్ఘ విచారణల తర్వాత.. ఆసిఫాబాద్ జిల్లా మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణరావ్ తో పాటు మరో ఏడుగురిని దోషులుగా నిర్ధారిస్తూ న్యాయస్థానం జైలు శిక్ష ఖరారు చేసింది. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా సార్సాల అటవీ అధికారులపై దాడి కేసులో 7 ఏళ్ల తర్వాత తీర్పు వెలువడింది. 2019లో రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ ఘటనలో ఆదిలాబాద్ ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక న్యాయస్థానం 8 మంది నిందితులను దోషులుగా నిర్ధారించి, ఒక్కొక్కరికి ఆరు నెలల జైలు శిక్ష విధించింది. 2019 జూన్ 30న ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలంలోని కొత్త సార్సాలలో అటవీ భూమిలో మొక్కలు నాటేందుకు అధికారులు సిబ్బంది వెళ్లారు. దీంతో అక్కడి గ్రామస్థులు అడ్డుకోవడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అయితే అప్పటి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ చోళే అనిత నేతృత్వంలోని బృందంపై కొందరు వ్యక్తులు కర్రలతో దాడి చేయగా, ఎఫ్.ఆర్.ఓ అనితతో పాటు పలువురు అటవీ సిబ్బంది తీవ్రంగా గాయపడ్డారు. అటవీశాఖ సిబ్బందిపై దాడి ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మొత్తం 39 మందిపై హత్యాయత్నం, ప్రభుత్వ విధులకు ఆటంకం కలిగించడం, దాడి, తదితర అభియోగాలతో కేసులు నమోదు చేశారు. డీఎస్పీ సత్యనారాయణ దర్యాప్తు పూర్తిచేసి 2020లో కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. విచారణలో భాగంగా 300 మందికి పైగా సాక్షుల వాంగ్మూలాలు, ఆధారాలను పరిశీలించిన న్యాయస్థానం ఆసిఫాబాద్ జిల్లా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణరావ్, భూరం పోసం, పుల్ల శ్రీకాంత్, కొట్ట మల్లేష్, బొబ్బర శంకర్, రాజశేఖర్, భూరం మల్లేష్, శ్యామలను దోషులుగా తేల్చి 6 నెలల జైలు శిక్ష విధించింది. ఏడేళ్ల న్యాయ పోరాటం అనంతరం వెలువడిన ఈ తీర్పుతో అటవీ శాఖ అధికారులు తమకు కోర్టులో న్యాయం జరిగిందని అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వ విధులు నిర్వహిస్తున్న అధికారులపై దాడులను సహించబోమనే స్పష్టమైన సందేశాన్ని కోర్టు ఇచ్చిందని పేర్కొన్నారు. ఈ కేసు విచారించిన ఆదిలాబాద్ లోని ఎస్సీ, ఎస్టీ జిల్లా న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దానియా రుతు తీర్పు వెలువరించారు. ఈ కేసు విచారణలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎన్. రమణారెడ్డి ప్రభుత్వం తరపున వాదనలు వినిపించగా, ప్రస్తుత కాగజ్ నగర్ డీఎస్పీ వాహిదుద్దీన్ నోడల్ ఆఫీసర్ గా ఉన్నారు. కాగజ్ నగర్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఈశ్వర్ సింగ్ లు సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టి విచారణ సజావుగా జరిగేలా చేశారు.

## అల్పపీడనం... పలు ప్రాంతాల్లోవానలు

**హైదరాబాద్ :** వాయవ్య బంగాళాఖాతం, దానికి ఆనుకుని ఉన్న ఉత్తర ఒడిశా, పశ్చిమ బెంగాల్ తీర ప్రాంతాలలో అల్పపీడనం ఏర్పడిందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. దీనికి తోడు కోస్తాంధ్ర, తెలంగాణ మీదుగా మహారాష్ట్ర వరకు ప్రస్తుతం ద్రోణి విస్తరించి ఉంది. ఈ మార్పుల ప్రభావంతో శుక్రవారం ఏపీ వ్యాప్తంగా ఆకాశం సాధారణంగా మేఘావృతమై ఉంటుందని వాతావరణశాఖ అధికారులు స్పష్టం చేశారు. గంటకు 40- 50 కిమీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది. వర్షం కురుస్తున్నప్పుడు, ఉరుములు, ఈదురుగాలుల సమయంలో చెట్ల కింద, భారీ హోర్డింగ్స్ వద్ద నిలబడవద్దని, తెగిపడిన విద్యుత్ వైర్లకు దూరంగా ఉండాలని అధికారులు సూచించారు. బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ముఖ్యంగా శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యంతో పాటు తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, అనంతపురం జిల్లాల్లో అక్కడక్కడా మోస్తరు వర్షాలు కురవనున్నాయి. మిగిలిన జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి జల్లులు పడే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఉత్తర ఒడిశా - పశ్చిమ బెంగాల్ తీర ప్రాంతాల్లో బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం, ద్రోణి ప్రభావంతో తెలంగాణలోని పలు జిల్లాల్లో తేలికపాటి జల్లులు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ గురువారం తెలిపింది. అల్పపీడనం, ద్రోణి ప్రభావంతో శుక్రవారం నాడు ఉత్తర, మధ్య తెలంగాణ జిల్లాల్లో అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి జల్లులు పడతాయని పేర్కొంది. ఈ జిల్లాల్లో బలమైన ఈదురు గాలులు వీచే ప్రమాదం ఉందని ప్రజలను అప్రమత్తం చేసింది. శనివారం నుంచి ఈ నెల 22వ తేదీ వరకు ఉత్తర తెలంగాణ జిల్లాల్లో బలమైన గాలులు వీస్తాయని వాతావరణ శాఖ స్పష్టం చేసింది. మరోవైపు, తెలంగాణలో నిన్న పలు జిల్లాల్లో అక్కడక్కడా ఓ మోస్తరు వర్షాలు, తేలికపాటి జల్లులు కురిశాయి. అత్యధికంగా రంగారెడ్డి జిల్లా రెడ్డిపల్లిలో 4.3 సెంటీమీటర్లు, నల్గొండ జిల్లా చండూరులో 3.5 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. వర్ష సూచన ఉన్నప్పటికీ పలు జిల్లాల్లో సాధారణం కంటే 3 డిగ్రీల వరకు అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ముఖ్యంగా నిజామాబాద్‌లో గరిష్టంగా 35.5 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైనట్లు వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఇది ఈ సమయంలో సాధారణం కంటే 3.5 డిగ్రీలు అధికమని తెలిసిందే.

## తీవ్ర జ్వరం, ఇన్ఫెక్షన్‌తో

## బాధపడుతున్న వాకిటి శ్రీహరి

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి అస్వస్థతకు గురయ్యారు. ఆయనను కుటుంబ సభ్యులు హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని కేర్ ఆసుపత్రికి తరలించారు. తీవ్ర జ్వరం, ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్న మంత్రికి వైద్యులు చికిత్స అందిస్తున్నారు. గత రెండు రోజులుగా ఆయన ఆరోగ్యం సరిగా లేదని కుటుంబ సభ్యులు వెల్లడించారు. ప్రస్తుతం మంత్రి వాకిటి శ్రీహరి ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. మరో రెండు రోజుల రెస్ట్ తీసుకుంటే సరిపోతుందని స్పష్టం చేశారు. మంత్రి త్వరగా కోలుకోవాలని అభిమానులు, పార్టీ నాయకులు ఆకాంక్షిస్తున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులు, పార్టీ నాయకులు మంత్రి వాకిటి ఆరోగ్యం గురించి ఆరా తీశారు. వాకిటి శ్రీహరి త్వరగా పూర్తి కోలుకుని ప్రజా సేవలో కొనసాగాలని పార్టీ శ్రేణులు ఆకాంక్షిస్తున్నాయి.

## పాదయాత్రలకు నేతలు..

**హైదరాబాద్ :** మరో ఏడాది తర్వాత తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ పాదయాత్రల సందడి మొదలుకానుంది. ఎన్నికలకు ముందు ప్రజల్లోకి వెళ్లేందుకు ప్రధాన పార్టీలు మరోసారి పాదయాత్రలను ప్రధాన రాజకీయ ఆయుధంగా ఎంచుకుంటున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికలకు రెండేళ్ల ముందు రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేపడతానని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇప్పటికే ప్రకటించారు. మరోవైపు తెలంగాణలో వచ్చే ఏడాది రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర నిర్వహిస్తానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడించారు. దీంతో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రతిపక్ష ప్రధాన పార్టీలు ప్రజలతో నేరుగా మమేకమయ్యే వ్యూహాన్ని అమలు చేయనున్నట్లు స్పష్టమవుతోంది. రానున్న ఎన్నికల రాజకీయాల్లో ఈ పాదయాత్రలు కీలక పాత్ర పోషించే అవకాశాలు కనిపిస్తున్నాయి. జగన్‌కు పాదయాత్ర కొత్త కాదు. 2019 ఎన్నికలకు ముందు 2017 నవంబర్‌లో ప్రారంభించిన 'ప్రజా సంకల్ప యాత్ర'ను 2019 జనవరిలో ముగించారు. 341 రోజుల పాటు సాగిన ఈ యాత్రలో ఆయన 3,648 కిలోమీటర్లకు పైగా నడిచి రాష్ట్రవ్యాప్తంగా ప్రజలను కలుసుకున్నారు. ఆ పాదయాత్ర అనంతరం జరిగిన ఎన్నికల్లో వైసీపీ ఘన విజయం సాధించి అధికారంలోకి వచ్చింది. అయితే 2024 ఎన్నికల్లో పరాజయం పాలైన తర్వాత మరోసారి ప్రజల్లోకి వెళ్లేందుకు జగన్ పాదయాత్రకు సిద్ధమవుతున్నారు. మరోవైపు కేటీఆర్ కు ఇది తొలి పాదయాత్ర కానుంది. ఇప్పటివరకు ఆయన రాష్ట్రవ్యాప్త పాదయాత్ర చేపట్టలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతిపక్ష పాత్రను మరింత బలోపేతం చేయడంతో పాటు బీఆర్ఎస్‌ను క్షేత్రస్థాయిలో పునర్వ్యవస్థీకరించేందుకు ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవడం, పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపడం, రానున్న ఎన్నికలకు సంస్థాగతంగా సిద్ధమవడమే ఈ యాత్ర ప్రధాన లక్ష్యంగా భావిస్తున్నారు. ప్రజల స్పందనను బట్టి ఈ యాత్రలు రానున్న ఎన్నికల రాజకీయాలపై ప్రభావం చూపే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.



# ఈసారి కథ మారింది!

అగ్ర హీరో రామ్‌చరణ్ 'పెద్ది' చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని నమోదు చేసుకుంది. దాదాపు గత ఏడాదిగా ఈ సినిమాపైనే దృష్టి పెట్టారు రామ్‌చరణ్. 'పెద్ది' హంగామా ముగియడంతో సుకుమార్ దర్శకత్వంలో రామ్‌చరణ్ చేయబోయే తదుపరి సినిమా అప్‌డేట్స్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. వీరిద్దరి కాంబినేషన్‌లో 'రంగస్థలం' వంటి బ్లాక్‌బస్టర్ హిట్ రావడంతో తాజా ప్రాజెక్ట్‌పై ఇప్పటికే అంచనాలు పెరిగిపోయాయి. ఈ నేపథ్యంలో ఈ సినిమా లాంచింగ్ డేట్, ఇది ఏ జోనర్ కథాంశమనే విషయాలపై సోషల్‌మీడియాలో జోరుగా చర్చలు జరుగుతున్నాయి. విశ్వసనీయ సమాచారం ప్రకారం సెప్టెంబర్‌లో పూజా కార్యక్రమాలతో ఈ సినిమాను లాంఛనంగా ప్రారంభించి, నవంబర్ నుంచి రెగ్యులర్ షూటింగ్ మొదలుపెడతారని తెలిసింది. ఇప్పటికే ఈ సినిమా స్క్రిప్ట్‌ను దర్శకుడు సుకుమార్ లాక్ చేశారని సమాచారం. అందరూ అనుకుంటున్నట్లుగా ఇది'రంగస్థలం' తరహా రూరల్ డ్రామా కాదని, రామ్‌చరణ్ కోసం దర్శకుడు సుకుమార్ ఈసారి సరికొత్త కథను సిద్ధం చేశారని, నగర నేపథ్యంలో స్టైలిష్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రాన్ని తీర్చిదిద్దబోతున్నారని ఇన్‌సైడ్ టాక్. ఈ ప్రతిష్టాత్మక చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా తెరకెక్కించబోతున్నాయి. 'ఆర్‌సీ 17' వర్కింగ్ టైటిల్‌తో ఈ సినిమా రూపొందనుంది.



# ప్రశాంత్‌వర్మ దర్శకత్వంలో?


'కేజీఎఫ్'తో రాత్రికి రాత్రి పాన్ ఇండియా స్టార్‌గా అవతరించారు కన్నడ స్టార్ హీరో యశ్. 'హను-మాన్' విజయంతో యావత్ భారతీయ సినిమా దృష్టినే ఆకర్షించారు దర్శకుడు ప్రశాంత్‌వర్మ. ప్రస్తుతం 'టాక్సిక్', 'రామాయణ' చిత్రాలతో యశ్ బిజీగా ఉంటే, రిషబ్‌శెట్టితో పాన్ ఇనిండియా స్థాయిలో 'జై హనుమాన్'ని తెరకెక్కిస్తూ ఆడియన్స్‌లో ఆసక్తిని పెంచుతున్నారు ప్రశాంత్‌వర్మ. తాజాగా వీరిద్దరి కాంబినేషన్‌లో సినిమా అంటూ ఇండస్ట్రీ వర్గాల్లో చర్చ నడుస్తున్నది. ఇటీవలే తన తదుపరి ప్రాజెక్ట్ కోసం యశ్‌ని సంప్రదించారట ప్రశాంత్‌వర్మ. ఈ వార్త నిజమే అయితే.. ఆ సినిమా సౌతిండియన్ సినిమాను మరోస్థాయికి తీసుకెళ్లడం ఖాయమని సినీపండితులు అభిప్రాయపడుతున్నారు. ప్రశాంత్‌వర్మ సినిమాలంటే ఫాంటసీ, మైథలాజికల్ అంశాల మేళవింపుగా ఉంటాయి. మరి యశ్ కోసం ఆయన ఏ తరహా కథను తయారు చేశారో చూడాలి. ప్రస్తుతం వీరిద్దరి మధ్య కథాచర్చలు ప్రాథమిక దశలో ఉన్నాయట.



# రాకా కోసం దీపిక సాహసం?

ప్రెగ్నెన్సీలో కూడా సెట్స్‌కి వచ్చి నటించిన నటీమణులు భారతీయ చలనచిత్ర చరిత్రలో చాలామందే ఉన్నారు. కానీ ప్రెగ్నెన్సీతో ఉండి యాక్షన్ సన్నివేశాల్లో నటించిన హీరోయిన్లు మాత్రం దాదాపుగా లేరనే చెప్పాలి. కానీ దీపిక పదుకోన్ ఆ ఫీట్ చేసి హిస్టరీ క్రియేట్ చేశారు. అల్లు అర్జున్ నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'రాకా'లో ఆమె కథానాయికగా నటిస్తున్న విషయం తెలిసిందే. ఇటీవలే దీపికా పదుకోన్‌పై కీలకమైన యాక్షన్ సన్నివేశాలను దర్శకుడు అట్లీ చిత్రీకరించారట. రెండో బిడ్డకు జన్మనివ్వబోతున్న దీపిక.. ప్రెగ్నెనీతోనే కఠినమైన యాక్షన్ సన్నివేశాల్లో పాల్గొన్నారని సమాచారం. అంతేకాదు, తన 'ఎనిమిది గంటల పని' నిబంధనను కూడా ఈ సినిమా విషయంలో ఆమె పక్కన పెట్టారని తెలిసింది. మెటర్నిటీ బ్రేక్ తీసుకునే ముందు, 'రాకా'లో తన పార్ట్ షూటింగ్ మొత్తాన్ని పూర్తి చేయాలని ఆమె నిర్ణయించారట. అటు షూట్‌లో పాల్గొంటూనే ఇటు తన మొదటి కూతురు దువాను కూడా చూసుకుంటూ, లొకేషన్‌లో నటిగా, తల్లిగా రెండు బాధ్యతలనూ నిర్వర్తిస్తూ అందరి దృష్టినీ దీపిక ఆకర్షించారట. దీపిక తన జీవితాన్ని బ్యాలెన్స్ చేసుకునే తీరును చూసి నెటిజన్లు ప్రశంసల వర్షం కురిస్తున్నారు.





# రాజా.. జాకీ.. రాణి

1990ల కాలంలో సాగే పీరియడ్ క్రైమ్ డ్రామా 'కేజేక్యూ'. 'ఖఉఅస్త్ర జీుఎెఎఅవ ూబవవఅ' అనేది ఉపశీర్షిక. దసరా, ది గర్ల్‌ఫ్రెండ్ చిత్రాలతో తెలుగునాట గుర్తింపు తెచ్చుకున్న దీక్షిత్‌శెట్టి హీరోగా, శశి ఓదెల హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రానికి స్వర్గీయ కె.కె దర్శకుడు. ఎస్‌ఎల్‌వీ సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న ఈ చిత్రం ఆగస్ట్ 7న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్నది. ఈ చిత్ర దర్శకుడు కేకే గత ఏడాది కన్ను మూశారు. ఆయనకు సినిమాపై ఉన్న పాషన్, విజన్‌కి నివాళిగా ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తెస్తున్నట్టు మేకర్స్ తెలిపారు. ఇప్పటికే ప్రచార చిత్రాల వల్ల సినిమాపై అంచనాలు పెరిగాయని, సినిమా తప్పకుండా ప్రేక్షకులకు ఓకొత్త అనుభూతినిస్తుందని మేకర్స్ నమ్మకం వెలిబుచ్చారు. యుక్తి తరేజా కీలకపాత్ర పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: నగేష్ బానెస్, సంగీతం: పూర్ణచంద్ర తేజస్వి.

Printed, Published & Owned by V. SAI KRISHNAREDDY, Printed at SAI KRISHNA PRINTERS, Door No. 7-7-86/1, Near Collector Chowk, Adilabad (T.S) 504001 Published at H.No. 1-2-125/1, Pithruchaya Nilayam, Shanti Nagar, Adilabad-504001 (T.S) Editor: V. SAI KRISHNA REDDY, RNINO. TELTEL/2012/44706, CELL:7073352171, Email: aksharareKhadaily@gmail.com